# వాస్తవ నేస్తం
తెలుగు దిన పత్రిక
ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...



విలేకరులు కావలెను

http://vaasthavanestham.com

వాస్తవ నేస్తం తెలుగు దిన పత్రిక

ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...

సంప్రదించండి

తెలంగాణ 8099779988

ఆంధ్రప్రదేశ్ 9985337979

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో

వాస్తవ నేస్తం దిన పత్రికలో పనిచేయుటకు ఉత్సాహవంతులైన

- జిల్లా బ్యూరో చీఫ్‌లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టలు
- నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు
- మండల రిపోర్టర్లు కావలెను



సంపుటి : 2 సంచిక : 284 శనివారం 18 మే 2024 పేజీలు : 8 వెల : 5/-

Published form Adilabad, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda, Medchal Malkajgiri


## నిధుల సమీకరణపైనే
# ప్రధాన చర్చ!

- నేడే తెలంగాణ కేబినేట్ సమావేశం
- పలు కీలక నిర్ణయాలు తీసుకోనున్న మంత్రి మండలి
- మూడు నెలల తర్వాత రాష్ట్ర కేబినెట్ భేటీ..
- రైతు కార్పోరేషన్ ఏర్పాటు చేసే ఆలోచనలో ప్రభుత్వం
- వీటిపైనే ప్రధాన చర్చ!



హైదరాబాద్

రాష్ట్ర సచివాలయంలో మే 18వ తేదీన తెలంగాణ కేబినెట్ సమావేశం కానుంది , రైతు రుణమాఫీతోపాటు, రాష్ట్ర ఆదాయం పెంపు, వర్షాకాల సీజన్ లో చేపట్టాల్సిన చర్యలపై కేబినెట్ ప్రధానంగా చర్చించనుంది. ముఖ్యంగా రెండు తెలుగు రాష్ట్రాల మధ్య అపరిష్కృతంగా ఉన్న అంశాలపై కేబినెట్ కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు చర్చ జరుగుతుంది. మే 18వ తేదీ శనివారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన తెలంగాణ కేబినెట్ సమావేశం కానుంది. లోక్‌సభ ఎన్నికల కారణంగా కేబినెట్ సమావేశం -మిగతా3లో



## నిందితుల జాబితాలో తొలిసారి పార్టీ పేరు

- మద్యం పాలసీ కేసులో ఆప్‌ను చేర్చిన ఈడీ
- సుప్రీంకోర్టులో అనుబంధ ఛార్జిషీట్ దాఖలు
- మద్యం పాలసీ కేసులో కేజ్రీవాల్ కీలక పాత్ర పోషించారని ఆరోపణ

## బోనస్ ఇస్తామంటూ
# బోగస్ మాటలు



- వడ్లు కొనుగోలులో సీఎం రేవంత్ సర్కార్ విఫలం..
- పంట పండించే రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం నానా రకాలుగా మోసం
- వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోళ్లు చేయాలి
- ప్రజలను మోసం చేసిన గత బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దెదించితే..
- నేడు రాష్ట్ర పరిస్థితి పెనం మీది నుంచి పొయ్యిలో పడ్డ చందంగా తయారైంది
- బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి

హైదరాబాద్

కల్లాల్లో ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని బీజేపీ ఎమ్మెల్యేలు డిమాండ్ చేస్తున్నారు. శుక్రవారం బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్ సర్కార్ బోగస్ ప్రభుత్వంగా మారిపోయిందని విమర్శలు గుప్పించారు. వడ్లు కొనుగోలులో సీఎం రేవంత్ సర్కార్ విఫలమైందన్నారు. ఎప్పుడు పడిపోతుందో.. తెలియని ప్రభుత్వాన్ని రేవంత్ నడుపుతున్నారంటూ వ్యాఖ్యలు చేశారు. తాము కాంగ్రెస్‌తో కాదు.. కాంగ్రెస్ ఎమ్మెల్యేలే బీజేపీతో టచ్‌లో ఉన్నారన్నారు. సివిల్ సప్లై శాఖామంత్రిగా ఉత్తమ్ కుమార్ రెడ్డి విఫలమన్నారు. ధాన్యాన్ని కొనుగోలు చేయించలేని ఉత్తమ్.. మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఉత్తమ్‌కు రైతాంగ సమస్యలపై అవగాహన లేదన్నారు. కోమటిరెడ్డి బ్రదర్స్, జగ్గారెడ్డి మాటలకు జవాబు చెప్పాల్సిన అవసరం లేదన్నారు. వడ్లు కొనుగోలులో రైస్ మిల్లర్లు రైతులను దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. రైస్ మిల్లర్లు రైతులను బెదిరించటాన్ని ఖండిస్తున్నామన్నారు. ఎన్నికలు అయ్యాక.. సన్న బియ్యానికి మాత్రమే రూ.500 బోనస్ ఇస్తామనటం అన్యాయమని ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో పంట పండించే రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం నానా రకాలుగా మోసం చేస్తోందని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి విమర్శించారు. శుక్రవారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో -మిగతా3లో

## నాటుసారా నిర్మూలన లక్ష్యంగా పని చేయండి



- మళ్లీ నాటుసారా తయారీ చేస్తున్నట్లు అధికారుల దాడుల్లో తేలింది
- రాష్ట్రంలోని 26 ఎక్సైజ్ పోలీసు స్టేషన్ల పరిధిలో నాటుసారా తయారీ చేస్తున్నట్లు బయటపడింది
- నాటుసార తయారీ విషయంలో ప్రభుత్వం చాలా సీరియస్‌గా ఉంది
- నాన్‌డ్యూటి పెయిడ్ లిక్కర్‌ను తెలంగాణలోకి రాకుండా ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ ప్రత్యేకమైన నిఘా పెట్టి దాడులు నిర్వహించాలి
- ఎక్సైజ్ శాఖ కమిషనర్ ఇ. శ్రీధర్




## తెరమీదకు మళ్లీ
# ఆగస్టు సంక్షోభం?

- 1984 ఆగస్టులో నాదెండ్ల భాస్కరరావు..
- 1995 ఆగస్టులో చంద్రబాబు..
- ప్రస్తుతం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సైతం ఆగస్టు సంక్షోభం తప్పదంటూ వ్యాఖ్యా
- రాష్ట్ర రాజకీయాల్లో ఆగస్టు నెల ఓ చరిత్రగా మిగిలిపోయింది.

హైదరాబాద్

అది 1984 ఆగస్టు.. కాంగ్రెస్ కంచుకోటను బద్దలు కొట్టి ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టి అప్పటికి ఏడాది మాత్రమే. ఆ సమయంలో గుండె ఆపరేషన్ కోసం అమెరికా కు వెళ్లిన ఎన్టీఆర్ కు ఊహించని షాక్ ఇచ్చారు నాదేండ్ల భాస్కర్ రావు. పార్టీలో అసమ్మతిని, తన పాత పార్టీ కాంగ్రెస్ అండను ఆయుధంగా మార్చుకుని ఎన్టీఆర్ ను దించి ముఖ్యమంత్రి అయ్యారు. అప్పటి నుంచి దాదాపు పదేళ్ల తర్వాత చంద్రబాబు కూడా ఎన్టీఆర్ పై ఆగస్టు నెలలోనే తిరుగుబాటు చేసి ముఖ్యమంత్రి పదవి దక్కించుకున్నారు. అప్పటినుంచి తెలుగు రాజకీయాల్లో 'ఆగస్టు సంక్షోభం అనే మాట తరచూ వినపడుతూనే ఉంది. ప్రస్తుతం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సైతం ఆగస్టు సంక్షోభం తప్పదంటూ బీజేపీ లక్ష్మణ్ వ్యాఖ్యానించడంతో ఈ విషయం మరోసారి హాట్ టాపిక్ గా మారింది.

**1984 ఆగస్టులో నాదెండ్ల భాస్కరరావు..**

ఈ మేరకు 1983 జనవరి 9న ఎన్టీఆర్ ఆంధ్రప్రదేశ్‌లో మొదటి కాంగ్రెసేతర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి సంచలనం సృష్టించారు. అయితే శాసన మండలి కారణంగా పరిపాలనా నిర్ణయాల్లో స్తబ్దత ఏర్పడుతుందని భావించి శాసనమండలిని రద్దుచేయడానికి అసెంబ్లీలో ఒక తీర్మానాన్ని ఆమోదించారు. దీంతో సొంత పార్టీకి చెందిన నాయకుల్లో ఎన్టీఆర్‌పై వ్యతిరేకత ప్రారంభమైంది. ఈ క్రమంలోనే 1984 జూన్, జూలైలో హార్ట్ బైపాస్ సర్జరీ కోసం ఎన్టీఆర్ అమెరికాకు వెళ్లడంతో ఎన్టీఆర్ పై వ్యతిరేకతను తనకు అనుగుణంగా మార్చుకున్న నాదెండ్ల భాస్కరరావు గవర్నర్ రాంలాల్‌గిరా సహాయంతో 1984 ఆగస్టు 16న ముఖ్యమంత్రి అయ్యారు. దీంతో 1984 ఆగస్టు 16 నుంచి 1984 సెప్టెంబర్ 16వరకు ఎన్టీఆర్ తన ప్రభుత్వాన్ని పునరుద్ధరించడానికి జాతీయ -మిగతా3లో

# కేజ్రీవాల్ క్షమాపణలు చెప్పాలి.. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ డిమాండ్

**ఢిల్లీ:** ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ స్వాతీమాలీవాల్‌పై దాడి జరిగిన నేపథ్యంలో.. సీఎం అరవింద్ కేజ్రీవాల్ సైలెంట్‌గా ఉండటం తనను ఆశ్చర్యానికి గురి చేస్తోందని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ.. మహిళా కమిషన్‌కి ఛైర్మన్‌గా ఉన్న వ్యక్తికి ఇలాంటి పరిస్థితి రావడానికి ఆప్ కారణమని.. ఈ విషయంలో ఆ పార్టీ నేతలు సిగ్గు పడాలని ఘాటు విమర్శలు చేశారు. 'కేజ్రీవాల్ నివాసంలోనే పార్టీ ఎంపీపై దాడి జరిగితే సీఎం స్పందించకపోవడం షాక్‌కు గురిచేస్తోంది. ఈ ఘటనపై కేజ్రీవాల్ క్షమాపణ చెప్పాలి. ఉత్తరప్రదేశ్ పర్యటనలో ఆయన వెంట నిందితుడు ఉన్నాడని నాకు తెలిసింది. ఆమెకు దాడికి పాల్పడటం సిగ్గు చేటు. ఫిర్యాదు చేయడానికి ఇన్ని రోజుల సమయం పట్టిందంటే ఆమెపై ఎవరో ఒత్తిడి తెస్తున్నారని అర్థం అవుతోంది " అని నిర్మలా అనుమానం వ్యక్తం చేశారు.

బాధితురాలికి గాయాలు..

కేజ్రీవాల్ పీఏ బిభవ్ కుమార్ తనపై చేసిన దాడిని ఆ పార్టీ ఎంపీ స్వాతీమలీవాల్‌ను శుక్రవారం తీస్ హజరీ కోర్టులో వివరించారు. ఆమె ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను కోర్టులో సెక్షన్ 164 కింద మేజిస్ట్రేట్ రికార్డు చేశారు. తనపై దాడి చేసిన బిభవ్ కుమార్‌పై మలివాల్ గురువారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ నివాసంలో తనపై బిభవ్




కుమార్ జరిపిన దాడిని ఎక్స్ వేదికగా స్వాతి మలివాల్ వివరించారు. అయితే ఈ దాడి ఘటన తర్వాత ఎక్స్ వేదికగా ఆమె స్పందించడం ఇదే తొలిసారి. అలాగే ఈ దాడి జరిగిన మూడు రోజులకు పోలీస్ స్టేషన్‌లో బిభవ్ కుమార్‌పై ఆమె ఫిర్యాదు చేశారు.

## నిందితుల జాబితాలో తొలిసారి పార్టీ పేరు..



**న్యూఢిల్లీ:** మద్యం పాలసీ కేసుపై దర్యాప్తు చేస్తున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) శుక్రవారం సుప్రీంకోర్టులో అనుబంధ ఛార్జిషీట్ దాఖలు చేసింది. నిందితుల జాబితాలో తొలిసారి ఒక పార్టీ పేరును ప్రస్తావించింది. ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ తోపాటు ఆయనకు చెందిన ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్)ను నిందితులుగా పేర్కొంది. కాగా, కేజ్రీవాల్ సెవెన్ స్టార్ హోటల్‌లో బస చేసినట్లు తమ వద్ద ఆధారాలు ఉన్నాయని ఈడీ తెలిపింది. ఈ కేసులోని నిందితుడు బిల్లులు కొంతవరకు చెల్లించినట్లు అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్‌వీ రాజు గురువారం సుప్రీంకోర్టుకు తెలిపారు. మద్యం పాలసీ కేసులో కేజ్రీవాల్ కీలక పాత్ర పోషించారని ఆరోపించారు. మరోవైపు ఈ కేసులో నేరారోపణలకు సంబంధించి అరవింద్ కేజ్రీవాల్, హవాలా ఆపరేటర్ల మధ్య చాటింగ్‌లను గుర్తించినట్లు సుప్రీంకోర్టుకు ఈడీ తెలిపింది. కేజ్రీవాల్ తన డివైజ్‌ల పాస్‌వర్డులు ఇచ్చేందుకు నిరాకరించారని చెప్పింది. అయితే హవాలా ఆపరేటర్ల డివైజ్‌ల ద్వారా ఆ చాటింగ్‌ల సమాచారాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఈడీ పేర్కొంది.

## ఆ ఇద్దరి ఫారెన్ ట్రిప్‌కు టిక్కెట్లు బుక్కయ్యాయి



**ఫతేపూర్:** లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉత్తరప్రదేశ్‌లో శుక్రవారం వరుస ప్రచారసభల్లో పాల్గొంటున్నారు. తన ప్రసంగాల్లో రాహుల్ గాంధీ, అఖిలేష్ యాదవ్ కూటమిపై పంచ్‌లు గుప్పిస్తున్నారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత ఆ ఇద్దరూ విదేశాలకు వెళ్లేందుకు టిక్కెట్లు బుక్ చేసుకుట్టు తనకు తెలిసిందని ఫతేపూర్‌లో జరిగిన ఎన్నికల ప్రచార సభలో ప్రధాని చెప్పారు. "కాంగ్రెస్, సమాజ్‌వాదీ కలలు చెల్లాచెదురు కావడంతో 'బ్లేమ్ గేమ్' మొదలుకానుంది. జూన్ 4 తర్వాత ఏం చేయాలనే ప్లానింగ్‌లో వాళ్లు ఉన్నారు. విదేశాలకు వెళ్లేందుకు ఇద్దరూ టక్కెట్లు బుక్ చేసుకున్నట్టు నాతో ఎవరో చెప్పారు" అని మోదీ అన్నారు. ఉత్తరప్రదేశ్‌లో కాంగ్రెస్‌కు ఉనికే లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ మొత్తం ఒక కుటుంబ గౌరవాన్ని కాపాడే ప్రయత్నంలో ఉందని, కాంగ్రెస్, ఎస్పీ రెండూ కుటుంబ పాలనకు, అవినీతికి అలవాటు పడిన పార్టీలని, ఓటు బ్యాంకును కాపాడుకునేందుకు నేరస్థులు, మాఫియాలను ప్రోత్సహించడం, టెర్రరిస్టులపై సానుభూతి కనబరచడం సహా ఏమి చేయడానికైనా వెనుకాడవని మోదీ విమర్శలు గుప్పించారు

# స్వాతి మలివాల్‌కు వైద్య పరీక్షలు

**న్యూఢిల్లీ :** ఢిల్లీ సీఎం, ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ పీఏ బిభవ్ కుమార్ తనపై చేసిన దాడిని ఆ పార్టీ ఎంపీ స్వాతి మలివాల్ శుక్రవారం తీస్ హజరీ కోర్టులో వివరించారు. మలివాల్ ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను కోర్టులో సెక్షన్ 164 కింద మేజిస్ట్రేట్ రికార్డు చేశారు. తనపై దాడి చేసిన బిభవ్ కుమార్‌పై మలివాల్ గురువారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ నివాసంలో తనపై బిభవ్ కుమార్ జరిపిన దాడిని ఎక్స్ వేదికగా స్వాతి మలివాల్ వివరించారు. అయితే ఈ దాడి ఘటన తర్వాత ఎక్స్ వేదికగా ఆమె స్పందించడం ఇదే తొలిసారి. అలాగే ఈ దాడి జరిగిన మూడు రోజులకు పోలీస్ స్టేషన్‌లో బిభవ్ కుమార్‌పై ఆమె ఫిర్యాదు చేశారు. ఇక తనపై బిభవ్ కుమార్ దాడి చేసిన వెంటనే ఎంపీ స్వాతి మలివాల్.. సివిల్ లైన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసేందుకు వెళ్లారు. కానీ బిభవ్ కుమార్‌పై ఆమె ఫిర్యాదు చేయకుండానే వెనుతిరిగిన సంగతి తెలిసిందే. మరోవైపు ఆప్ ఎంపీ సంజయ్ సింగ్.. బుధవారం స్వాతి మలివాల్‌తో భేటీ అయ్యారు. మీ ఫిర్యాదులను పార్టీ పరిశీలిస్తుందని ఈ సందర్భంగా ఆమెకు సంజయ్ హామీ ఇచ్చారు. ఆ మరునాడే.. అంటే గురువారం బిభవ్ కుమార్ దాడిపై ఆమె పోలీసులకు ఫిర్యాదు చేయడం గమనార్హం. బిభవ్ కుమార్ దాడిలో స్వాతి మలివాల్‌కు గాయాలయ్యాయని వైద్య పరీక్షల్లో నిర్ధారణ అయింది. స్వాతి మలివాల్‌పై దాడి ఘటనపై జాతీయ మహిళా కమిషన్ చైర్మన్ రేఖా శర్మ స్పందించారు. ఈ ఘటనపై పోలీసుల నుంచి




నివేదిక కోరినట్లు తెలిపారు. అలాగే బిభవ్ కుమార్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేశారన్నారు. స్వాతి మలివాల్‌కు వైద్య పరీక్షలు సైతం పూర్తి అయినట్లు వివరించారు. అయితే మే 17వ తేదీ అంటే.. శుక్రవారం ఉదయం 11.00 గంటలకు మహిళ కమిషన్ ముందు హాజరు కావాలని బిభవ్ కుమార్‌కు నోటీసులు జారీ చేశామని తెలిపారు. అయితే అతడి నుంచి ఇప్పటి వరకు స్పందన లేదన్నారు. మరోవైపు సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఉత్తరప్రదేశ్, పంజాబ్‌లో కేజ్రీవాల్ సూడిగాలి ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో గురువారం లఖ్‌నవూ ఎయిర్‌పోర్ట్‌లో కేజ్రీవాల్, ఆప్ ఎంపీ సంజయ్ సింగ్‌తో పాటు బిభవ్ కుమార్ ఉన్నారు.

## రాజ్యాంగాన్ని మార్చేందుకు మోదీ కసరత్తు



కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ, ఎస్పీ చీఫ్ అఖిలేష్ యాదవ్ యూపీలోని అమేథిలో శుక్రవారం కాంగ్రెస్ అభ్యర్థి కేఎల్ శర్మకు మద్దతుగా ఏర్పాటైన ర్యాలీలో పాల్గొన్నారు. ర్యాలీని ఉద్దేశించి రాహుల్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ రాజ్యాంగాన్ని మార్చేందుకు పూనుకున్నారని ఆరోపించారు. మే 20న ఐదో దశ ఎన్నికల్లో భాగంగా అమేథిలో పోలింగ్ జరగనుంది. తాను 42 ఏండ్ల కిందట తన తండ్రి రాజీవ్ గాంధీతో కలిసి తొలిసారి ఇక్కడకు వచ్చానని రాహుల్ గుర్తుచేసుకున్నారు. తాను రాజకీయాల గురించి ఓనమాలు నేర్చుకుంది అమేథి గడ్డపైనేనని అన్నారు. ఆ సమయంలో అమేథిలో రోడ్లు లేవని, ఎలాంటి అభివృద్ధి లేదని చెప్పారు. ఇక్కడి ప్రజలకు, తన తండ్రికి మధ్య ప్రేమ, ఆప్యాయతలను తాను ప్రత్యక్షంగా చూశానని చెప్పారు. రాయ్‌బరేలి నుంచి పోటీ చేస్తున్నానని మీరు భావించవద్దని, తానెన్నడూ ఇక్కడి వాడినేనని అన్నారు. ఈ ఎన్నికలు ఎంతో కీలకమైనవని, తాము రాజ్యాంగాన్ని తిరగరాస్తామని, దాన్ని విసిరిపారేస్తామని తొలిసారిగా ఓ రాజకీయ పార్టీ, ఆ పార్టీ నేతలు బాహాటంగా చెబుతున్నారని అన్నారు. మన రాజ్యాంగం గాంధీజీ, అంబేడ్కర్, నెహ్రూ సహా దేశ పౌరులందరి వారసత్వమని రాజ్యాంగ ప్రతిని చూపుతూ రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఈ ర్యాలీకి కాంగ్రెస్ నేత కేసీ వేణుగోపాల్, రాజస్థాన్ మాజీ సీఎం అశోక్ గెహ్లాట్ హాజరయ్యారు.

## 'స్వాతి మాలివాల్ కా సచ్'.. సోషల్ మీడియా ద్వారా సొంత ఎంపీపై ఆప్ ఎటాక్..!



ఢిల్లీ ముఖ్యమంత్రి అర్వింద్ కేజ్రీవాల్ నివాసంలో ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) రాజ్యసభ సభ్యురాలు స్వాతి మాలివాల్‌పై దాడికి సంబంధించిన కేసులో మరో కీలక మలుపు చోటుచేసుకుంది. ఆప్ తన పార్టీ ఎంపీ స్వాతి మీదనే సోషల్ మీడియా ద్వారా ఎటాక్ చేసింది. ఘటన జరిగిన రోజుకు సంబంధించిన ఓ క్లిప్పింగ్‌ను అధికారిక ఎక్స్ ఖాతాలో పోస్టు చేసి, దానికి 'స్వాతి మాలివాల్ కా సచ్' అనే టెక్స్‌ను జతచేసింది. స్వాతి మాలివాల్‌పై దాడి జరిగినట్టుగా చెబుతున్న రోజున కేజ్రీవాల్ నివాసంలోని సీసీ కెమెరాల్లో రికార్డయిన వీడియో క్లిప్పింగ్ ఒకటి ఇవాళ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది. ఆ వీడియోలో కేజ్రీవాల్ భద్రతా సిబ్బందిని స్వాతి మాలివాల్ బూతు పదజాలంతో దూషించింది. 'గంజా సాలా' అని వ్యాఖ్యానించింది. ఈ క్లిప్పింగ్‌నే ఆప్ తన అధికారిక ఎక్స్ అకౌంట్‌లో షేర్ చేస్తూ.. 'స్వాతి మాలివాల్ కా సచ్' అనే క్యాప్షన్ ఇచ్చింది. మే 13న ఈ ఘటన జరుగగా ఈ ఐదురోజుల్లో స్వాతిమాలివాల్‌కు వ్యతిరేక ఆప్ నోరు విప్పడం ఇదే తొలిసారి. కాగా ఆప్ పోస్టు చేసిన వీడియో ఒరిజినలా.. నకిలీదా అనే విషయాన్ని తాము ఇంకా డిసైడ్ చేయలేదని ఢిల్లీ పోలీసులు చెప్పారు. కాగా, స్వాతిమాలివాల్ ఈ నెల 13 కేజ్రివాల్‌ను కలిసేందుకు ఆయన నివాసానికి వెళ్లారు. ఈ సందర్భంగా కేజ్రీవాల్ వ్యక్తిగత కార్యదర్శి తనపై దాడి చేశాడని మాలివాల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో ఆప్ తొలిసారిగా మాలివాల్‌పై చేసింది.

# ట్యాంకు లోపల విద్యార్థి మృతదేహం, పాఠశాలకు నిప్పు

**పాట్నా:** బీహార్‌లోని పాట్నాలో శుక్రవారం ఉదయం దారుణం చోటుచేసుకుంది. డిగా పోలీస్ స్టేషన్ పరిధిలోని రామ్జీఛాక్ సమీపంలోని ఓ పాఠశాల ఆవరణలో ఉన్న ట్యాంకులో విద్యార్థి మృతదేహం కనిపించడంపై స్థానికులు ఆగ్రహంతో ఊగిపోయారు. రోడ్డును దిగ్బంధించడంతో పాటు ఆ పాఠశాలకు నిప్పుపెట్టారు. దీంతో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. సమాచారం తెలిసిన వెంటనే అగ్నిమాపక శకటాలు మంటలను అదుపుచేశాయి. సంఘటన వివరాల ప్రకారం, రోజువారీ స్కూలు ముగిసిన తరువాత ట్యూషన్ కోసం మూడేళ్ల బాలుడు పాఠశాలకు వెళ్లాడు. ఇంటికి తిరిగి వస్తుండగా ట్యాంకులో పడ్డాడు. పాఠశాల ట్యాంకులో బాలుడి మృతదేహం కనుగొన్నట్టు పోలీసులు చెప్పారు. రాత్రి పొద్దుపోయిన తర్వాత తమకు బాలుడి తల్లిదండ్రుల నుంచి సమాచారం అందటంతో పోలీస్ టీమ్ ఘటనా స్థలానికి చేరుకుని




సాక్ష్యాలను సేకరించినట్టు చెప్పారు. సీసీటీవీ ఫుటేజ్ ప్రకారం బాలుడు స్కూలులోకి వెళ్లినట్టు ఉంది కానీ తిరిగి బయటకు వచ్చినట్టు లేదని పాట్నా ఎస్పీ చంద్రప్రకాష్ తెలిపారు. మృతదేహాన్ని దాచిపెట్టి ఉండవచ్చనే అనుమానంతో హత్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు. ముగ్గురు వ్యక్తులను అదుపులోనికి తీసుకుని ప్రశ్నిస్తున్నట్టు వివరించారు.

# బెంగాల్ సీఎంపై వివాదాస్పద వ్యాఖ్యలు.. బీజేపీ అభ్యర్థికి ఎన్నికల సంఘం షోకాజ్

పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధినేత్రి మమతాబెనర్జికి వ్యతిరేకంగా వివాదాస్పద వ్యాఖ్యలు చేసినందుకుగాను తమ్లూక్ లోక్‌సభ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి అభిజిత్ గంగోపాధ్యాయ్‌కి కేంద్ర ఎన్నికల సంఘం షోకాజ్ నోటీస్ జారీచేసింది. ఈ నెల 15న హల్దియాలో జరిగిన లోక్‌సభ ఎన్నికల ప్రచార సభలో మమతాబెనర్జి గురించి గంగోపాధ్యాయ్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఆ వ్యాఖ్యలపై తృణమూల్ కాంగ్రెస్ పార్టీ



కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసింది. ఈ క్రమంలో అభిజిత్ గంగోపాధ్యాయ్ వ్యాఖ్యలపై ఈసీ ప్రాథమిక విచారణ పూర్తిచేసింది. ఆ వ్యాఖ్యలు మార్చి 1న తాము విడుదల చేసిన మినిమమ్ కామన్ కోడ్‌కు విరుద్ధంగా ఉన్నాయని వ్యాఖ్యానించింది. ఎందుకు అలాంటి వ్యాఖ్యలు చేయాల్సి వచ్చిందో వివరణ ఇవ్వాలంటూ షోకాజ్ నోటీస్ జారీచేసింది. మే 20 లోగా స్పందన తెలియజేయాలని ఆదేశించింది.

## అస్సాం బీజేపీలో విభేదాలు.. మంత్రి వ్యాఖ్యలపై సీఎంకు ఎమ్మెల్యే ఫిర్యాదు



గౌహతి: అస్సాం బీజేపీలో విభేదాలు బయటపడ్డాయి. మంత్రి వ్యాఖ్యలపై ఆ పార్టీ ఎమ్మెల్యే మండిపడ్డారు. నోరు అదుపులో పెట్టుకోవాలని ఆయనకు చెప్పాలంటూ సీఎంకు సూచించారు. ఈ మేరకు సోషల్ మీడియాలో బహిరంగంగా పోస్ట్ చేశారు. 2015లో కాంగ్రెస్ పార్టీని వీడి బీజేపీలో చేరిన మంత్రి జయంత మల్లబరువా ఇటీవల మీడియాతో మాట్లాడారు. పాత కాలం బీజేపీ నేతలపై వివాదస్పద వ్యాఖ్యలు చేశారు. 'గత 50 సంవత్సరాలుగా పార్టీలో ఉన్నప్పటికీ, వారు పార్టీకి సమయం కేటాయించరు. కాబట్టి, పార్టీకి మీ సహకారం, పార్టీ పట్ల మీ అంకితభావం, నిబద్ధత ఎంత అన్నది మీ తీరు నిర్ణయిస్తుంది' అని అన్నారు. కాగా, బీజేపీ మంత్రి జయంత వ్యాఖ్యలపై ఆ పార్టీ ఎమ్మెల్యే మృణాల్ సైకియా మండిపడ్డారు. ఆయన మాట్లాడే తీరు లోక్‌సభ ఎన్నికల్లో పార్టీని దెబ్బతీసేలా ఉందని విమర్శించారు. ఈ నేపథ్యంలో నోరు అదుపులో పెట్టుకోవాలని చెప్పాలంటూ సీఎం హిమంత బిస్వా శర్మకు సూచించారు. ఈ మేరకు బహిరంగంగా విమర్శిస్తూ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. మంత్రి జయంత మాట్లాడిన వీడియో క్లిప్‌ను కూడా అందులో షేర్ చేశారు.

# బోనస్ ఇస్తామంటూ బోగస్ మాటలు

-మొదటి పేజి తరువాయి


మీడియాతో మాట్లాడుతూ ప్రజలను మోసం చేసిన గత బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దెదించితే.. నేడు రాష్ట్ర పరిస్థితి పెనం మీది నుంచి పొయ్యిలో పడ్డ చందంగా తయారైందని ఆవేదన వ్యక్తం చేసారు.గత 45 రోజులుగా రైతులు పండించిన ధాన్యాన్ని కల్లాల్లో పోసుకుని ఎదురుచూస్తున్నారు. అయినా రాష్ట్ర ప్రభుత్వం మాత్రం సమయానికి ధాన్యం కొనుగోలు చేయడం లేదన్నారు. రాత్రింబవళ్లు ధాన్యం కుప్పల దగ్గర కాపలా కాస్తూ రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. అకాల వర్షాలతో తిప్పలుపడుతున్నారు. కొందరు పిడుగుపాటుతో మరణించిన ఘటనలు జరిగాయన్నారు.తాలు, తేమ పేరుతో బస్తాకు 4 కిలోల చొప్పున తరుగు తీస్తూ గత ప్రభుత్వం తరహాలోనే కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోందని,40 కిలోల బస్తాకు 3 నుంచి 4 కిలోల చొప్పున తరుగు తీస్తున్నారన్నారు.క్వాంటా చేసిన ధాన్యానికి రసీదు ఇవ్వాలి. కాని, రైస్ మిల్లులకు పోయిన ధాన్యానికి సైతం రైస్ మిల్లర్లు 3 కిలోల చొప్పున తరుగు తీస్తున్నారని రాష్ట్రంలో ఈ మాఫియాను నడిపిస్తున్నది ఎవరు అని మహేశ్వర్ రెడ్డి ప్రశ్నించారు.మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి రైతుల సమస్యల గురించి తీసుకెళ్లినా దీనిపై



స్పందించకపోవడం శోచనీయమన్నారు.నిన్నమొన్నటిదాకా ధాన్యానికి రూ.500 బోనస్ ఇస్తామని చెప్పిన ప్రభుత్వం, ఇప్పుడు సన్నబియ్యానికి మాత్రమే బోనస్ ఇస్తామంటూ బోగస్ మాటలు మాట్లాడుతున్నారు.గత ప్రభుత్వం చెల్లించాల్సిన రైతుబంధును సైతం ఇప్పటి ప్రభుత్వం నేటివరకు ఇవ్వలేదు. మరోవైపు కేవలం 5 ఎకరాల వరకు మాత్రమే రైతులకు రైతుబంధు ఇస్తామంటూ పరిమితులు పెట్టి లీకులు ఇస్తున్నారు.రైతు దుక్కి దున్నడం నుంచి పంట చేతొకొచ్చే వరకు రైతులు అహర్నిశలు కష్టపడి ధాన్యాన్ని కాపాడుకుని కల్లాలకు తీసుకొస్తే.. కొనుగోలు చేయకుండా ఇబ్బందులు పెడుతున్నారు.అకాల వర్షాలకు వరి ధాన్యం తడిసిపోయి రైతులు దీనస్థితిలో పడిపోయారు.రైతు రుణమాఫీ చేయలేదు.. రైతు కూలీలు, కౌలు రైతులకు రూ. 12 వేలు ఇవ్వలేదు.. కొనుగోలు కేంద్రాల నుంచి కోట్లాది రూపాయలు లంచాల రూపంలో చేతులు మారుతున్నాయి.వ్యవసాయం గురించి అవగాహన లేని ఉత్తమ్ కుమార్ రెడ్డిని సివిల్ సప్లై మంత్రిగా పెట్టి రైతుల జీవితాలతో చెలగాటమాడుతున్నారు. రైతుల సమస్యలను ఏనాడు పట్టించుకోలేదు.రైతులు కష్టించి పండించిన ధాన్యాన్ని అనేక కండిషన్లకు అమ్ముకోవాల్సిన దుస్థితి రావడం బాధాకరం.ప్రభుత్వం 30 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేసిందని తప్పుడు లెక్కలు చెబుతోంది. కల్లాల్లోని ధాన్యాన్ని త్వరితగతిన కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం.ధాన్యానికి రూ.500 బోనస్ ఇస్తామన్న రాష్ట్ర ప్రభుత్వం.. సన్నవడ్లతో పాటు దొడ్డువడ్లకు కూడా ఇవ్వాలి.రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా రూ.2 లక్షల రైతు రుణమాఫీ వెంటనే చెల్లించాలి.రైతుల సమస్యలను పరిష్కరించే వరకు, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చేదాకా బిజెపి పోరాటం చేస్తుంది.

# కాంగ్రెస్ రౌడీ రాజకీయాలు.. రాష్ట్రంపై ఫ్యాక్షన్ పడగ!

**బీఆర్ఎస్‌ను బలహీనపరిచే కుట్ర**
**మంత్రులు ఎమ్మెల్యేల ప్రోత్సాహం**
**పేట్రేగిపోతున్న దుండగులు**
**ప్రేక్షకపాత్ర వహిస్తున్న పోలీసులు**



**హైదరాబాద్ :** రాష్ట్రంలో రౌడీ రాజకీయానికి తెరలేచిందా? తెలంగాణలో ఫ్యాక్షన్ తరహా కక్షలు బుసకొడుతున్నాయా? అంటే జరుగుతున్న పరిణామాలు అవుననే అంటున్నాయి. రాష్ట్రంలో బలమైన ప్రతిపక్షాన్ని బలహీనం చేయాలని అధికార పక్షం ఎత్తులు వేస్తున్నది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాల్లో మొదలైన దాడుల సంస్కృతిని మెల్లమెల్లగా రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు వ్యాప్తి చేస్తున్నది. తద్వారా రాష్ట్రంలోని బీఆర్ఎస్ శ్రేణులను తమ దారికి తెచ్చుకోవాలనే ఆలోచనతో కాంగ్రెస్ పార్టీ కార్యాచరణను అమలు చేస్తున్నట్టు జరుగుతున్న పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో జెండా ఎగురవేయాలంటే క్షేత్రస్థాయిలో బలమైన బీఆర్ఎస్ క్యాడర్‌ను ఆ పార్టీ నుంచి లేకుండా చేయాలనే గట్టి ప్రయత్నాల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఉద్దేశపూర్వంగా ప్రోత్సహిస్తున్నదని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. ఈ క్రమంలోనే అధికారంలోకి వచ్చీరాగానే మంత్రు లు, ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ టార్గెట్‌గా కా ర్యాచరణ మొదలుపెట్టారు. 'మనం బలపడాలంటే వాళ్లు (బీఆర్ఎస్) బలహీనం కావాలి. ఏం చేస్తారో మీ ఇష్టం' అని వారి నియోజకవర్గాల్లోని కాంగ్రెస్ ముఖ్యనేతలను పురమాయిం చినట్టు సమాచారం. అన్ని జిల్లాల్లో బీఆర్ఎస్ కార్యకర్తలే లక్ష్యంగా జరుగుతున్న దాడులకు ఆదేశాలే ప్రధాన కారణమని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

**కొల్లాపూర్ ఘటనతో..**

కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని కొల్లాపూర్‌లో బీఆర్ఎస్‌లో చురుకైన కార్యకర్త మల్లేశ్‌యాదవ్‌ను భూతగాదాల ముసుగులో ఆ పార్టీ గూండాలే హతమార్చారని, తన భర్త మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని ఆయన భార్య నిర్మల ఏకంగా డీజీపీని వేడుకున్నది. రాష్ట్రంలో అధికార మార్పిడి జరిగిన తర్వాత తొలి రాజకీయ హత్యగా బీఆర్ఎస్ ఆరోపించింది. కొల్లాపూర్ ఉదంతంతో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరింతగా రెచ్చిపోయారు. బీఆర్ఎస్ శ్రేణులను భయభ్రాంతులకు గురిచేయడం ద్వారా రాజకీయాలు చేయాలనే కార్యాచరణతో ముందుకు సాగుతున్నారని ఆ తర్వాత చోటుచేసుకుంటున్న వరు స ఘటనలే నిదర్శనంగా నిలుస్తున్నాయి. ఉమ్మడి నల్లగొండ, కరీంనగర్, ఖమ్మం, వరంగల్ సహా అన్ని జిల్లాల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో తమకు అడ్డుచెప్తున్న బీఆర్ఎస్ క్యాడర్‌ను నిలువరించడమే లక్ష్యంగా కార్యాచరణ రూపొందించుకొని అమలు చేస్తున్నారు.

**పోలీసుల ప్రేక్షకపాత్ర**


బీఆర్ఎస్ పార్టీని బలహీనపరచాలనే దురాలోచనతోనే కాంగ్రెస్ పార్టీ నాయకులు పథకం ప్రకారం పేట్రేగిపోతున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అందుకు పోలీసులు తమ సంపూర్ణ సహకారాన్ని అధికార పార్టీకి అందిస్తున్న ఉదంతాలు ఉన్నాయి. గ్రామీణ ప్రాంతా ల్లో బీఆర్ఎస్ కార్యకర్తలకు ఎవరూ సహకరించొద్దని, ఒకవేళ సహకరిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయనే సంకేతాలను ఇచ్చే విధంగా కాంగ్రెస్ పార్టీ భయభ్రాంతులకు గురిచేస్తున్నది. నాగర్‌కర్నూల్ జిల్లాలో రత్లావత్ మంగమ్మ అనే బీఆర్ఎస్ మహిళా కార్యకర్త ఇంటిపైకి కాంగ్రెస్ గుంపు దాడికి దిగిన ఘటన రాష్ట్రంలో సంచలనం రేపింది. కామారెడ్డి జిల్లా భిక్కనూర్‌లో ఏకంగా పోలీస్‌స్టేషన్‌లో పోలీసుల ముందే బీఆర్ఎస్ కార్యకర్తపై కాంగ్రెస్ కార్యకర్తలు దాడికి దిగారు. ఇలా అనేక చోట్ల తమ కండ్లముందే దాడులు జరుగుతున్నా పోలీసులు ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బాధితుల పక్షాన నిలబడాల్సిన పోలీసులు బాధ్యతలను విస్మరించి అధికార పార్టీకి దాసోహమైపోతున్నారనే అపవాదును మూటగట్టుకుంటున్నారు. ఈ విషయంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పోలీసులకు మెదక్ బహిరంగసభ ద్వారా హితవు పలికారు. రాజకీయాలతో పోలీసులకు ఏం పని.. మీ పని మీరు చే యండి. అధికారం ఎవరికీ శాశ్వతం కా దు. మేంపదేండ్లు అధికారంలో ఉన్నాం. మేమూ పోలీసులను అడ్డుపెట్టుకొని రాజకీయాలు చేయాల్సి వస్తే కాంగ్రెస్‌లో ఒక్కరైనా ఉండేవారా? అని కేసీఆర్ ప్రశ్నించారు. తప్పుచేసిన వారిని చట్టప్రకారం శిక్షించాల్సిన పోలీసులు వారి ధర్మాన్ని నిర్వర్తించడం లేదని మండిపడ్డారు. కిందిస్థాయి పోలీసులకు డీజీపీ స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని కోరారు. అధికారంతో యథేచ్ఛగా దందాలు చేసే నేతలను ప్రశ్నించే గులాబీ సైనికులపై దాడులకు పాల్పడుతున్న ఘటనలు అనేకం వెలుగుచూస్తున్నాయి.

# గ్రేటర్ హైదరాబాద్‌లో ఇవే డేంజర్ స్పాట్స్.. ఈ రూట్‌లో వెళితే ట్రాఫిక్ ఫికర్..!

గ్రేటర్ హైదరాబాద్‌లో వర్షం పడిందంటే ట్రాఫిక్ షరా మామూలే. చిన్న వర్షానికి నగర రోడ్లు నదులను తలపిస్తే, పద్మవ్యూహం లాంటి ట్రాఫిక్ ను ఛేదించడం మామూలు విషయం కాదు. అరగంట జర్నీ రెండు మూడు గంటలు పట్టిన ఆశ్చర్యపోనక్కర్లేదు. నగరంలో వాటర్ స్టాగ్నెట్ పాయింట్స్ ఎన్ని ఉన్నాయి? ఈ ట్రాఫిక్ చిక్కులు వీడే మార్గమే లేదా ..? గమ్యం సాఫీగా చేరే దారే లేదా..? అన్నదీ సగటు భాగ్యనగరవాసుడి ప్రశ్న.. !

భాగ్యనగరాన్ని భారీ వర్షం ముంచెత్తిన వేళ నగరవాసుల ఇక్కట్లు అన్ని కావు. లోతట్టు ప్రాంతాలు జలమయం కావడంతో పాటు ట్రాఫిక్ అష్ట దిగ్బంధనం నగరంలో ప్రధాన సమస్య. సరిగ్గా సాయంత్రం వేళ అకాల వర్షాలు అతలాకుతల చేస్తుంటే ఆఫీసుల నుంచి ఇళ్లకు వెళ్లేందుకు ఉద్యోగులు అష్ట కష్టాలు పడాల్సిన వస్తుంది. గ్రేటర్ హైదరాబాద్‌లో ప్రధాన రహదారులపైనే వాటర్ స్టాగ్నెట్ అవ్వడంతో ఎక్కువగా ట్రాఫిక్ జామ్ అవుతోంది. మే 16వ తేదీ గురువారం నగరంలో సరాసరి 7 సెంటీమీటర్లకు పైగా అత్యధికంగా 9 సెంటీమీటర్ల వర్షపాతం నమోదయింది. దీంతో లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం అయ్యాయి.

హైదరాబాద్ మహా నగరంలో గతేడాది గుర్తించిన 339 వాటర్ లాగిన్ పాయింట్స్ అన్నీ కూడా నీటితో నిండి పోయాయి. ముఖ్యంగా ఈ బ్లాక్ పాయింట్స్ మెయిన్ రోడ్లపై ఉన్న ప్రాంతలు ఖైరతాబాద్ మెట్రో స్టేషన్ కింద, లింగంపల్లి రైల్వే అండర్ పాస్, యూసఫ్ గూడా మెయిన్ రోడ్, రాజ్ భవన్ రోడ్, ఫిల్మ్ నగర్, మూసాపేట్ మెట్రో స్టేషన్,



బాలానగర్ బస్ స్టాప్, చింతల్ రోడ్, జీడిమెట్ల హై టెన్షన్ రోడ్, మలక్ పేట సహా పాతబస్తీలో పలు ఏరియాల్లో నీరు నిలిచి డేంజర్ స్పాట్స్‌గా ఉన్నాయి.

భారీ వర్షాలతో జీహెచ్ఎంసీ అప్రమత్తమై డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ టీమ్స్, మాన్‌సూన్ టీమ్స్ రంగంలోకి దిగుతాయి. గ్రేటర్ పరిధిలో 30 %ణ=ఖీ% టీమ్స్, 60 %జ=పూ% మేంటెన్స్ టీమ్స్ గ్రౌండ్ లెవెల్ లో సహాయక చర్యలు చేపడుతున్నాయి. అదే రేయిని సీజన్ అయితే ఎమర్జెన్సీ జిహెచ్ఎంసి మాన్ సూన్ టీమ్స్ ను రెడీ చేస్తారు. ఈ బృందాలు ఎక్కడ వాటర్ నిలిచిన క్లియర్ చేయడం, చెట్లు విరిగిపడిపోయినా సహాయక చర్యలు అందించేలా పనిచేయనున్నాయి.

:అకాల వర్షాలు సాయంత్రం వేళ విరుచుకుపడుతూ ఉండడంతో ఉద్యోగులు వెళ్లే పిక్ అవర్స్ లో ట్రాఫిక్ నరకయాతన చూపిస్తోంది.సాయంత్రం ఐదు గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు ఆఫీసులో నుంచి ఇళ్లకు బయటకు వచ్చిన వారు ట్రాఫిక్ లోనే చిక్కుకుపోయిన పరిస్థితి కనిపిస్తుంది. గురువారం సాయంత్రం ఐదు గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ఎక్కడ చూసినా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. దీంతో చినుకు పడితే ట్రాఫిక్ చిక్కులు ఎంతలా ఉంటాయో అర్థం చేసుకోవచ్చు.

ముఖ్యంగా శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి, చార్మినార్, ఎల్బీనగర్, సికింద్రాబాద్ జోన్ల పరిధిలో ఎక్కడికక్కడ వాహనాలు నిలిచిపోయిన పరిస్థితి కనిపిస్తోంది. సాఫ్ట్‌వేర్ కంపెనీలు ఉన్నచోట ఇప్పటికే బల్దియా అధికారులు భారీ వర్షాలు కురిసే ముందు

ముందస్తుగానే వర్షం ప్రభావాన్ని చూసుకుని ఉద్యోగులు బయటకు రావాలని సూచనలు జారీ చేస్తున్నారు. కంపెనీలు సైతం షిఫ్టులను అందుకు తగ్గట్లు అడ్జస్ట్ చేసుకోవాలని సలహా ఇచ్చినప్పటికీ షిఫ్ట్ అవగానే ఉద్యోగులు ఒకేసారి రోడ్ల మీదకి రావడంతో ఎక్కడికక్కడ వాహనాలు నిలిచిపోయి నానా తిప్పలు పడుతున్నారు. చినుకు పడిన ప్రతిసారి నగరం అష్టదిగ్బంధనంలో కురుకుపోకుండా గుర్తించిన బ్లాక్ స్పాట్స్ వద్ద నాలాల విస్తరణ, నీరు నిలవకుండా వెంటనే తొలగించేలా బల్దియా చర్యలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. దానికి తోడు ఎక్కడికక్కడ ట్రాఫిక్ సిబ్బంది సైతం ట్రాఫిక్ రెగ్యులేటింగ్ చేసే విధంగా అవసరమైతే వన్ వే దారులు డైవర్ట్ చేసే చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నారు. నగరంలో వర్షం పడిందంటే ట్రాఫిక్ షరా మామూలుగా మారిన వేల తక్షణ నివారణ చర్యలు అవసరమని అభిప్రాయపడుతున్నారు.

## తెరమీదకు మళ్లీ ఆగస్టు సంక్షోభం

-మొదటి పేజి తరువాయి

స్థాయిలో పోరాటం చేశారు. దీని ఫలితంగా 1984 సెప్టెంబర్ 16న నాదెండ్ల భాస్కరరావు సీఎం పదవికి రాజీనామా చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. 1984 సెప్టెంబర్ 16న ఎన్టీఆర్ 2వసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆ తర్వాత వెంటనే తిరుగుబాటు చేసిన ఎమ్మెల్యేలు పదవులలో కొనసాగకూడదని భావించిన ఎన్టీఆర్ తన ప్రభుత్వాన్ని రద్దు చేయాలని గవర్నర్‌ను కోరారు. దీంతో 1984 సెప్టెంబర్ 24 నుంచి 1985 మార్చి 8 వరకు ఎన్టీఆర్ ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా కొనసాగారు.

**1995 ఆగస్టులో చంద్రబాబు..**

ఈ తర్వాత 1985లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ 202 సీట్లలో విజయం సాధించి అధికారంలోకి వచ్చింది. దీంతో ఎన్టీఆర్ మూడోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం 1989లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ ఓటమి పాలైంది. ఆ తర్వాత 1994 ఎన్నికల్లో (మిత్ర కూటమితో కలిసి) అత్యధికంగా 246 సీట్లు సాధించి అధికారం దక్కించుకున్నారు ఎన్టీఆర్. 1994 డిసెంబర్ 12న ఎన్‌టీఆర్ నాలుగోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. అయితే.. ఈ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత పరిపాలన, పార్టీలో ఆయన రెండో భార్య అయిన లక్ష్మీపార్వతి జోక్యం పెరిగిందన్న విమర్శలు వచ్చాయి. దీంతో కుటుంబ సభ్యులతో పాటు, పార్టీలో ప్రముఖులు సైతం ఎన్టీఆర్ పై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ క్రమంలో 1995 ఆగస్టులో ఎన్టీఆర్ పై అప్పటి మంత్రి, ఆయన అల్లుడు అయిన చంద్రబాబు సారథ్యంలో తిరుగుబాటు జరిగింది. మెజార్టీ ఎమ్మెల్యేల మద్ధతు కూడగట్టుకుని ముఖ్యమంత్రి పదవిని దక్కించుకున్నారు చంద్రబాబు. ఆ తర్వాత రామారావు ఇక ముఖ్యమంత్రి కాలేకపోయారు. అప్పటి నుంచి రాష్ట్ర రాజకీయాల్లో ఆగస్టు నెల ఓ చరిత్రగా మిగిలిపోయింది.ఇటీవల బీజేపీ రాజ్యసభ సభ్యుడు డా.కె. లక్ష్మణ్ మాట్లాడుతూ.. లోక్ సభ ఎన్నికల కోసం సీఎం రేవంత్ నేల విడిచి సాము చేసి అలవిగాని హామీలు ఇచ్చారన్నారు. దేవుళ్లపై ఒట్టు పెట్టిన రేవంత్ ఆగస్టులోపు రైతులకు రుణమాఫీ చేయకపోతే ఆగస్టు సంక్షోభం తప్పదంటూ కామెంట్స్ చేశారు. దీంతో మళ్లీ ఆగస్టు సంక్షోభం అన్న మాట తెలుగు నాట హాట్ టాపిక్ గా మారింది. అయితే.. లక్ష్మణ్ అన్నట్లుగా రేవంత్ సర్కార్ ఆగస్టు సంక్షోభానికి గురవుతుందా? లేక ఎలాంటి అవాంతరాలు లేకుండా రేవంత్ ప్రభుత్వాన్ని నడుపుతారా? అన్నది తేలాలంటే మరికొన్ని రోజులు ఆగాల్సిందే.

## నాటుసారా నిర్మూలన లక్ష్యంగా పని చేయండి



**హైదరాబాద్ :** ఎక్సైజ్ శాఖ లక్ష్యాలను చేరుకోవాలంటే అధికారులతోపాటు సిబ్బంది నిబద్ధతతో పని చేయాలని ఎక్సైజ్ శాఖ కమిషనర్ ఇ. శ్రీధర్ అన్నారు. తెలంగాణ అబ్కారీ భవన్‌లో శుక్రవారం తెలంగాణ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల సమీక్షా సమావేశం జరిగింది. తెలంగాణలో మళ్లీ నాటుసారా తయారీ చేస్తున్నట్లు అధికారుల దాడుల్లో తేలిందన్నారు. రాష్ట్రంలోని 26 ఎక్సైజ్ పోలీసు స్టేషన్ల పరిధిలో నాటుసారా తయారీ చేస్తున్నట్లు బయటపడిందన్నారు. ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీసులు కలిసి మూడు నెలల్లో నాటుసారా ఆనవాళ్లు కనిపించకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నాటుసార తయారీ విషయంలో ప్రభుత్వం కూడా చాలా సీరియస్‌గా ఉందన్నారు. నాటుసారాతో పాటు ఎన్నికల సందర్భంగా చాల ప్రాంతాల్లో నాన్ డ్యూటి పెయిడ్ లిక్కర్ వస్తున్నట్లుగా తేలిందన్నారు. నాన్‌డ్యూటి పెయిడ్ లిక్కర్‌ను తెలంగాణలోకి రాకుండా ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ ప్రత్యేకమైన నిఘా పెట్టి దాడులు నిర్వహించాలన్నారు. ప్రధానంగా వేసవిలో బీర్లు స్టాక్ లేదనే వార్తలు వస్తున్నాయని, రికార్డుల పక్రారం పరిశీలిస్తే గత సంవత్సరం కంటే ఎక్కువ బీరు నిల్వలు ఉన్నట్లు తేలిందన్నారు. మద్యం దుకాణాల్లో బీర్లు అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని అదేశించారు. నాటుసారా తయారీకి వినియోగించే ముడి సరుకుల రవాణపై ప్రత్యేక నిఘా పెంచి, దాడులు నిర్వహించి నాటుసారా తయారీని తుదముట్టించాలని ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వి.బి.కమలాసన్‌రెడ్డి ఆదేశించారు. ఆగస్టు నాటికి పూర్తిగా నిర్మూలించడానికి ప్రణాళికలు రూపొందించుకొని కార్యాచరణ చేపట్టాలని అదేశించారు. నాన్‌డ్యూటీ పెయిడ్ మద్యాన్ని రవాణా కాకుండా చర్యలు చేపట్టాలని, కల్తీ కల్లు తయారీకి వినియోగించే సిహెచ్, డైజోఫాం, ఆల్ఫాజోలమ్ లాంటి పదార్థాలను అరికట్టాలన్నారు. గంజాయి, నార్కోటిక్, ఇతర మత్తు మందుల తయారీ, దిగుమతి, అమ్మకాలపై నిఘా పెట్టాలని ఆదేశించారు. అవసరమైతే తెలంగాణలోని పలు జిల్లాల్లో పోలీసుల సహకారం తీసుకొని నాటుసారా తయారీపై ఉక్కు పాదం మోపాలని ఆదేశించారు.

## నిధుల సమీకరణపైనే ప్రధాన చర్చ!

-మొదటి పేజి తరువాయి



నిర్వహించక చాలా రోజులు అయ్యింది. దీంతో ఈ కేబినెట్‌లో పలు కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది. ముఖ్యంగా రాష్ట్ర పునర్విభజన జరిగి పదేండ్లు పూర్తి కానుండటంతో, పునర్విభజన చట్టానికి సంబంధించి పెండింగ్ లో ఉన్న అంశాలు, తెలంగాణ, ఏపీ మధ్య అపరిష్కృతంగా ఉన్న అంశాలపై కేబినేట్ లో చర్చించనున్నారు. 9,10 షెడ్యూల్ లోని ఆస్తులపై కేబినెట్ కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఆగస్ట్ 15లోపు రైతుల రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించింది. రుణమాఫీ కోసం దాదాపు రూ. 40 వేల కోట్లు అవసరం కాగా, అందుకు సంబంధించిన నిధుల సమీకరణపై కేబినెట్‌లో చర్చించనున్నారు. ఇందుకు సంబంధించి రైతు కార్పోరేషన్ ఏర్పాటు చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉంది..దీంతో ఈ సమావేశంలోనే రైతు కార్పోరేషన్ పై నిర్ణయం తీసుకోనుంది. అలాగే ధాన్యం కొనుగోళ్ల పురోగతిని కేబినెట్ సమీక్షించనుంది. జూన్ నెల అరంభం నుంచి ఖరీఫ్ పంట సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో విత్తనాలు, ఎరువులు, నీటి ప్రణాళికపై చర్చ జరుగనుంది. పెరిగిన ఖర్చుకు తగ్గట్టుగా రాష్ట్ర ఆదాయం పెంచుకోవాలని తెలంగాణ ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకు సంబంధించి ఆదాయ మార్గాలను వెతికే పనిలో పడింది రాష్ట్ర సర్కార్. రిజిస్ట్రేషన్ ఛార్జీల పెంపుతో పాటు వనరుల సమీకరణకు తీసుకోవలసిన చర్యలపై కేబినెట్‌లో చర్చిస్తారు. కుంగిపోయిన మేడిగడ్డ, అన్నారం బ్యారేజీల రిపేర్లకు సంబంధించి నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఇటీవలే మధ్యంతర నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. దీంతో నివేదికలోని సిఫారసులు, తదుపరి చేపట్టాల్సిన కార్యాచరణపై ఈ సమావేశంలో చర్చించాలని కేబినెట్ నిర్ణయించే అవకాశముంది. జూన్ నెల నుంచి కొత్త విద్యాసంవత్సరం ఆరంభంకానుండడంతో స్కూల్స్, కాలేజీల ప్రారంభానికి ముందే తీసుకోవల్సిన జాగ్రత్తలపై కేబినెట్‌లో చర్చించనున్నారు. ఇవే కాకుండా చాలా రోజులుగా పెండింగ్ లో ఉన్న మరికొన్ని అంశాలను కేబినెట్‌లో చర్చించనున్నారని సమాచారం.

# సంపాదకీయం

## ఆరోగ్య హక్కు చట్టం అవసరం

ప్రభుత్వం ప్రజారోగ్య పరిరక్షణలో భాగంగా ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశాలను అనుసరించి%ౌ%ఆరోగ్యానికి సరిపడా బడ్జెట్ కేటాయింపులు చేయాలి. ప్రజలందరికి రక్షిత మంచినీరు, సమతుల ఆహారం అందించాలి. పటిష్ట ఆసుపత్రుల వ్యవస్థ, సరిపడ ఆరోగ్య, వైద్య సిబ్బంది, ఆసుపత్రులలో మౌలిక వసతులను కల్పించాలి. దీనితో పాటు ప్రజలందరికి అందుబాటు ధరల్లో మందుల లభ్యత మొదలగునవన్నీ కల్పించడం ద్వారా రోగులకు ఉపశమనం కల్గించడం ప్రధానంగా ప్రభుత్వ బాధ్యత. కానీ, కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆ దిశగా చర్యలు చేపట్టడం లేదు. మందుల ధరలను నియంత్రించే బాధ్యత నుండి అడ్డగోలుగా తప్పుకున్నది. అసలే వైద్య ఖర్చులు పెరుగుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త ధరల పాలసీ రోగులపై మరింత భారం అవుతుంది. ఇటీవల ఏప్రిల్ 1వ తేదీ నుండి 800 రకాల మందుల ధరలు పెరగడం ఈ విధానంలో భాగమే. మందుల కంపెనీ యజమానులకు అనుకూల విధానాలు చేయడంలో మోడీ ప్రభుత్వం ఏ మాత్రం వెనకాడటం లేదు. ఈ ధరాఘాతం బి.పి, షుగర్ (పట్టిక) మాత్రమేగాక.. అన్ని రకాల వ్యాధులకు సంబంధించిన మందుల పైనా పడి ప్రజలు భారం మోయలేకున్నారు. ప్రభుత్వ విధానాలే అనుకుంటే ఇటు మందుల కంపెనీల అనైతిక వ్యాపార విధానాలు బజారులో పెచ్చుమీరుతున్నాయి. వైద్యులను, ఫార్మసీల యజమానులను ప్రలోభపెట్టడం, విపరీతమైన కమీషన్లు-ప్రోత్సాహకాలు ఇవ్వడం, విదేశీ యానాలు, ఖరీదైన బహుమతులు ఇవ్వడం, బల్క్ పర్చేజ్ పేరుతో ఆసుపత్రులు, ఇన్‌స్టిట్యూషన్ల పర్చేజ్ పేరిట డిపార్టుమెంటు సిబ్బందికి విపరీతమైన లాభాల మార్జిన్లు ఆఫర్ చేయడంతోపాటు, బల్ల కింద లంచాల వరకు అన్ని రకాల అనైతిక చర్యలకు మందుల కంపనీల యాజమాన్యాలు పాల్పడుతున్నాయి. ఈ ఫార్మా కంపెనీల మందుల అమ్మకాల విధానాలపై చట్టపరమైన నియంత్రణ వుండాలని చాలా సంవత్సరాలుగా జన్ స్వాస్థ్య అభియాన్ (జె.ఎస్.ఎ), ఫెడరేషన్ ఆఫ్ మెడికల్ రిప్స్ అసోసియేషన్స్ ఆఫ్ ఇండియా (ఎఫ్.ఎమ్.ఆర్.ఎ.ఐ), ఆల్ ఇండియా డ్రగ్ యాక్షన్ కమిటీ (ఎ.ఐ.డి.ఎ.సి) వంటి స్వచ్ఛంద సంస్థలు పోరాడుతున్నాయి. యుసిపిఎంపి ముసాయిదాను చట్టం చేసి, పటిష్టంగా అమలు చేసి, చట్టాన్ని ఉల్లంఘించే యజమానులను శిక్షించాలని పోరాడుతున్నాయి. కానీ కార్పొరేట్ అనుకూల మోడీ ప్రభుత్వం కనీసం యు.సి.పి.ఎం.పి పై పార్లమెంటులో చర్చించకుండా, దాన్ని చట్టంగా కాకుండా కేవలం కంటి తుడుపు చర్యగా స్వచ్ఛందంగానే ఈ కోడ్‌ని అమలు చేసుకోమని ఫార్మా కంపెనీలకు అప్పచెప్పింది. అంటే ఫార్మా కంపెనీ యజమానుల కమిటీ సభ్యులే మందుల మార్కెటింగ్‌లో కంపెనీలు ఈ కోడ్ అమలు చేసే రీతిని సమీక్షించి నివేదిక ఇస్తారన్నమాట. పర్యవసానంగా మందుల కంపెనీలు నిర్ద్వంద్వంగా రోగులను లూటీ చేసే పరిస్థితి ఇంకా పెరుగుతున్నది. యుసిపిఎంపి చట్టాన్ని అమలు చేసి రోగులకు ఉపశమనం కల్పించాల్సిన మోడీ ప్రభుత్వం చాలా ఉదాసీనంగా వ్యవహరించడానికి కారణం ఇటీవల ఎన్నికల బాండ్ల ద్వారా మందుల కంపెనీలు బిజెపికి కోట్ల రూపాయల నిధులు ఇవ్వడం. ఈ వ్యవహారం కంపెనీలకు ప్రభుత్వానికి మధ్య జరిగిన క్విడ్ ప్రో కో అని అర్థం చేసుకోవాలి. ఎస్‌బిఐ ఎలక్టోరల్ బాండ్ల డేటా గమనిస్తే మన దేశంలో కేవలం 9 బడా మందుల కంపెనీల యజమానులే బిజెపికి 400 కోట్ల రూపాయల ఎలక్టోరల్ బాండ్ల ద్వారా చందా ఇచ్చారు. ఇంకా చిన్నా పెద్దా కంపెనీలు కలసి ఎన్ని కోట్ల రూపాయల చందాలు ఇచ్చాయో తెలియాలి. ఇది పెద్ద స్కామ్. ఈ ఎలక్టోరల్ బాండ్లు ఇచ్చిన కంపెనీల జాబితాలోని ఒక కంపెనీయే చిన్న పిల్లల ప్రాణాలతో చెలగాటమాడే నాసిరకం మందులు తయారు చేసినట్టుగా ఇటీవల చాలా వార్తలు పత్రికల్లో రావడం చూశాం. యుసిపిఎంపి చట్టం అమలు లేకపోవడంవల్లే బాబా రాందేవ్ లాంటి వ్యాపారవేత్తలు బిజెపి ప్రభుత్వ వత్తాసుతో తమ పతంజలి ఉత్పత్తులపై తప్పుడు ప్రకటనలు, తప్పుడు మార్కెటింగ్ విధానాలతో ఇష్టారాజ్యంగా వ్యాపారాన్ని విస్తరించుకోవడం, దానిపై ఇటీవల సుప్రీం కోర్టు పతంజలి కంపెనీపై సీరియస్ అవ్వడం, పతంజలి కంపెనీ బహిరంగ క్షమాపణ చెప్పడం చూశాం. గణాంకాల ప్రకారం మన దేశంలో 47 నుంచి 50 శాతం వైద్య ఖర్చును ప్రజలు తమ జేబుల నుండే పెట్టుకుంటున్నారు. అసలే ఒక పక్క ద్రవ్యోల్బణం పెరుగుతూ ప్రజల ఆదాయాలు తగ్గుతూ, పెరుగుతున్న నిత్యావసర ధరలు, విద్య, ఇతర రోజువారీ ఖర్చులు సగటు మనిషికి పెనుభారం అవుతుంటే ప్రభుత్వం%ౌ%రోగాల చికిత్సలు, మందులు ఇతర వైద్య ఖర్చులపై విపరీతమై జిఎస్‌టి పన్ను భారం వేస్తోంది. ఈ నేపథ్యంలో ప్రజారోగ్య వేదిక (పిఎవి), జన్ స్వాస్థ్య అభియాన్ (జెఎస్ఎ) వంటి సంస్థలు ఆరోగ్య హక్కు చట్టంగా తేవాలని అప్పుడే ప్రజలందరికి వైద్య ఖర్చుల భారం నుండి ఉపశమనం కలుగుతుందని ప్రభుత్వాలను డిమాండు చేస్తున్నాయి. 2024 ఎన్నికల నేపథ్యంలో పిఎవి ఆరోగ్య హక్కు చట్టం ముసాయిదాని రూపొందించి అన్ని రాజకీయ పార్టీలకు పంపించింది. అలాగే తమ మ్యానిఫెస్టోలో ఆరోగ్య హక్కు చట్టంపై అన్ని పార్టీలు తమ విధానం తెలియజేయాలని డిమాండు చేసింది. కేవలం వామపక్ష పార్టీలు మినహా ఏ ఇతర రాజకీయ పార్టీలు సానుకూలంగా స్పందించలేదు. పాలక, ప్రతిపక్ష పార్టీలన్నీ హెల్త్ ఇన్సూరెన్సే సంజీవని అని ప్రజల్ని మభ్యపెడుతున్నాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచన మేరకు ప్రతీ ప్రభుత్వం జిడిపిలో 5 శాతాన్ని బడ్జెట్ ప్రజారోగ్యంపై కేటాయించాలి. మన దేశంలో ప్రభుత్వాలు 1.5 శాతం-1.8 శాతం మించి కేటాయింపులు చేయడం లేదు. ఇంత తక్కువ బడ్జెట్‌లో ప్రైమరీ ఆసుపత్రులను మొదలుకొని టెర్షియరీ కేర్ ఆసుపత్రుల వరకు ఉన్నత ప్రమాణాలతో మౌలిక సదుపాయాలు కల్పించడం, మందులు/వైద్య పరికరాలు, ఆసుపత్రుల నిర్వహణ, అంబులెన్సుల నిర్వహణ, ఇన్ఫ్రాస్ట్రక్చర్, సరిపడ వైద్య ఆరోగ్య సిబ్బంది నియామకాలు, వారి జీతాలు%ౌ%ఎలా సాధ్యం? తక్కువ బడ్జెట్ కేటాయింపుల కారణంగానే ప్రైమరీ కేర్ మొత్తం నిర్వీర్యం అయ్యింది. ప్రభుత్వాలు ప్రజారోగ్య పరిరక్షణ బాధ్యత నుండి పూర్తిగా తప్పుకోడానికి ఆరోగ్య శ్రీ, ఆయుష్మాన్ భారత్ వంటి హెల్త్ ఇన్సూరెన్సు స్కీములను తీసుకొచ్చాయి. రోగుల భవిష్యత్ అంతా ఆసుపత్రుల యాజమాన్యాలు, ఇన్సూరెన్సు కంపెనీల దయాదాక్షిణ్యాలపై ఆధారపడి ఉంటుంది. ఇన్సూరెన్స్ విధానంలో ఆసుపత్రులు-ఇన్సూరెన్స్ కంపెనీలు కుమ్మక్కై మరింత దోపిడి చేసే అవకాశం ఉంది. కాగ్ నివేదిక ప్రకారం 2022-23లో ఆయుష్మాన్ భారత్ స్కీము అమలులో 13,51,299 కేసులు నకిలీవని తేల్చింది. ఈ నివేదికపై మోడీ ప్రభుత్వం మౌనం వహించింది. కరోనా కాలంలో సంభవించిన లక్షల మరణాలు, ఆసుపత్రులలో ఆక్సిజన్ మొదలుకొని పడకలు, మందులు, వైద్య పరికరాల అందుబాటు, సిబ్బంది కొరత ఇలా ప్రతీ అంశంలో మన ఇన్సూరెన్సు మోడల్ ఆరోగ్య వ్యవస్థలో లోపాలు బయటపడ్డాయి. ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని పరుగులు తీయాల్సి వచ్చింది. అదే సమయంలో ధనికులకు మాత్రం అన్ని రకాల వైద్య సదుపాయాలు అందాయి. పేద, మధ్యతరగతి ప్రజలు తీవ్ర సమస్యలు ఎదుర్కొన్నారు. అందుకే మన దేశంలో ఆరోగ్య హక్కు చట్టంతో మాత్రమే ప్రజల ఆర్థిక అసమానతలతో తావు లేకుండా అందరికి సామానంగా వైద్యం అందించడం సాధ్యమవుతుంది. ఆరోగ్య హక్కు చట్టం లేనంతకాలం ప్రభుత్వం ప్రజల ఆరోగ్య పరిరక్షణకు జవాబుదారీగా ఉండజాలదు. ఇప్పటికైనా ఆరోగ్యం అన్న సబ్జెక్టు ఒక రాజకీయ అంశంగా ప్రజలు గుర్తించి పాలకులను ఆరోగ్య హక్కు చట్టం తెచ్చి అమలు చేసే రీతిలో ఒత్తిడి చేయాలి. అలాగే ప్రభుత్వాలు కూడా చికిత్స కంటే వ్యాధి నివారణే ప్రధానం అనే విధానం రూపొందించాలి. ఆరోగ్య శ్రీ / ఆయుష్మాన్ భారత్ కేటాయింపులను ఆరోగ్య బడ్జెట్‌గా కాకుండా హెల్త్ ఇన్సూరెన్స్ ఖర్చుగా పేర్కొనాలి. ఆరోగ్య బడ్జెట్‌పై ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశాలు అమలు చేస్తూ, కావాలంటే వేరేగా హెల్త్ ఇన్సురెన్సుపై నిధులు ఖర్చు చేయాలి. ప్రజారోగ్య వేదిక రూపొందించిన ఆరోగ్య హక్కు ముసాయిదాను%ౌ%ఎన్నికలైన వెంటనే కొత్త ప్రభుత్వం అసెంబ్లీలో చర్చకు పెట్టి, చట్ట రూపకల్పన చేసి తక్షణం అమలు చేయాలి.

# హెచ్‌ఐవి వ్యాక్సీన్ కోసం ఎదురుచూపులు!




విశ్వసమాజాన్ని వణికిస్తున్న ముఖ్య ప్రాణాంతక వ్యాధుల్లో హెచ్‌ఐవి-ఏయిడ్స్, ఎబోలా, క్యాన్సర్ లాంటి ప్రమాదకరమైనవి ముందు వరుసలో ఉన్నాయి. 'హ్యూమన్ ఇమ్యునో వైరస్ (హెచ్‌ఐవి)' సోకడం ద్వారా వ్యాపించే వ్యాధిని 'అర్జిత వ్యాధి నిరోధశక్తి లోప కారణ బహువ్యాధి లక్షణం (అక్వైర్డ్ ఇమ్యునో డెఫిసియెన్సీ సిండ్రోమ్) లేదా ఏయిడ్స్' అని పిలుస్తారు. ప్రపంచవ్యాప్తంగా 39 మిలియన్లు, ఇండియాలో 2.3 మిలియన్ల హెచ్‌ఐవి-ఏయిడ్స్ సోకిన బాధితులు ఉన్నారని, 2019లోనే 1.7 మిలియన్ల మందికి సోకిందని గణాంకాలు తెలుపుతున్నాయి. నేటికీ ఏయిడ్స్‌ను శాశ్వతంగా కట్టడి చేయగల ఎలాంటి టీకా మందు అందుబాటులో లేనప్పటికీ వైద్య ఆరోగ్య, శాస్త్రసాంకేతిక సమాజం ఏయిడ్స్ టీకాను రూపొందించే క్రమంలో తీవ్ర పరిశోధనల్లో మునిగి ఉంది. ఏయిడ్స్ వ్యాధి, హెచ్‌ఐవి నివారణ పట్ల సంపూర్ణ అవగాహన, ఏయిడ్స్ రోగులకు చేయూత నిచ్చే సేవామూర్తులను అభినందించడంతో పాటు వ్యాక్సీన్ రూపొందించే శాస్త్రజ్ఞుల ప్రయత్నాల పట్ల ప్రపంచ మానవాళికి అవగాహన కల్పించడం కోసం ప్రతి ఏటా 18 మే రోజున 'ప్రపంచ ఏయిడ్స్ టీకా అవగాహన దినం' జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నది.

18 మే 1997 రోజున అమెరికాలోని మోర్గాన్ స్టేట్ యూనివర్సిటీ సమావేశంలో పాల్గొన్న నాటి అధ్యక్షుడు బిల్ క్లింటన్ మాట్లాడుతూ, ఏయిడ్స్ వ్యాధిని రూపుమాపగల వ్యాక్సీన్‌ను రూపొందించాలని శాస్త్రజ్ఞులను విజ్ఞప్తి చేశారు. దీనికి స్పందించిన సమాజం 18 మే 1998 రోజు నుంచి ప్రతి ఏటా "ప్రపంచ ఏయిడ్స్ టీకా అవగాహన దినం" జరుపుకోవడం ప్రారంభించారు. అరక్షిత అక్రమ లైంగిక సంబంధాలు, రోగి రక్తం ఆరోగ్యవంతుల రక్తంలో కలవడం, తల్లి నుంచి శిశువుకు హెచ్‌ఐవి సోకే ప్రమాదం ఉందని మనకు తెలుసు. ఏయిడ్స్‌ను పూర్తి స్థాయిలో నిలువరించగల ఔషధాలు నేటికీ అందుబాటులో లేవు. హెచ్‌ఐవి-ఏయిడ్స్‌కు ఏకైక ఔషధం టీకా మందు మాత్రమే అని ప్రపంచ మానవాళి నమ్ముతున్నది. ప్రపంచ ఏయిడ్స్ టీకా దినం వేదికగా స్వచ్ఛంధ కార్యకర్తలు, సంఘ సేవకులు, ఆరోగ్య సిబ్బంది, టీకా రూపొందించే యజ్ఞంలో అవిశ్రాంత కృషి చేస్తున్న శాస్త్రసాంకేతిక నిపుణులను గుర్తించి, కృతజ్ఞతలను తెలియజేయడం జరుగుతుంది. రాబోయే రోజుల్లో సురక్షిత, ప్రభావశీల హెచ్‌ఐవి-ఏయిడ్స్ టీకా అందుబాటులోకి వస్తోందని పరిశోధనా ఫలితాలు తెలియజేస్తున్నాయి.

హెచ్‌ఐవి వైరస్ అతి వేగంగా పరివర్తనం చెందే స్వభావం కలిగి ఉన్న కారణంగా టీకా మందు అభివృద్ధికి ఆటంకాలు ఏర్పడుతున్నాయి. ఫిబ్రవరి 2021లో న్యూయార్క్ 'ఐఏవిఐ - స్క్రిప్స్ రీసెర్చి ఇనిస్టిట్యూట్' చేస్తున్న పరిశోధనల్లో ఏయిడ్స్ వ్యాక్సీన్ రూపొందించే ప్రయత్నాలలో కొంత పురోగతి సాధించడం సంతోషించదగిన పరిణామం.

కరోనా వైరస్‌కు టీకా రూపొందించిన మోడెర్నా - ఫైజర్ కంపెనీలు వ్యాక్సీన్ కోసం ఎంచుకున్న యం-ఆర్‌యన్‌ఏ ప్రక్రియను అనుసరించి హెచ్చ్‌ఐవి-ఏయిడ్స్ టీకాను రూపొందించే పరిశోధనలు సత్ఫలితాలను ఇస్తున్నాయని తెలుస్తున్నది. ఈ పద్ధతిలో హెచ్‌ఐవి టీకా రూపొందితే, ఇదే పద్ధతిలో డెంగ్యూ, ఇన్‌ఫ్లుయెంజా, జికా, హెపటైటిస్-సి, మలేరియా లాంటి వ్యాధుల కట్టడికి కూడా టీకాలను రూపొందించడానికి మార్గం సుగమం అవుతుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు. హెచ్‌ఐవి-ఏయిడ్స్ మ్యుటేటింగ్ టీకాలతో యాంటీబాడీలను ఉత్పత్తి చేసే సామర్థ్యం కలిగిన రోగనిరోధక కణాల తయారీని ఉత్తేజ పరిచడంలో 'జర్మ్‌లైన్ టార్గెటింగ్' ప్రక్రియలో సఫలీకృతం కావడం విశేషం. ఈ పరిశోధనల్లో తొలి దశ క్లినికల్ ట్రయల్స్-1లో 48 మంది పాల్గొనగా, అందులో 47 మందికి ఆశించిన ఫలితాలు కనిపించాయని, ఇదే క్రమంలో ఫేజ్ ఫైనల్ ట్రయల్స్ సత్ఫలితాలను ఇచ్చిన యెడల హెచ్‌ఐవి-ఏయిడ్స్ టీకా రావడానికి మరెంతో సమయం పట్టదని తెలుస్తున్నది. హెచ్‌ఐవి-ఏయిడ్స్ టీకా మందు తయారీ మహాయజ్ఞంలో శాస్త్రజ్ఞులు విజయవంతం కావాలని, ఏయిడ్స్ రహిత ప్రపంచ సమాజాన్ని నిర్మించాలనే సంకల్పం కలిగిన 'ఐఏవిఐ-స్క్రిప్స్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్'కు ముందస్తు శుభాకాంక్షలు తెలుపుదాం. హెచ్‌ఐవి-ఏయిడ్స్ గూర్చి తెలుసుకుందాం, వైరస్ వ్యాప్తిని అరికడదాం.

# టెలి కమ్యూనికేషన్ ముఖ్యమైనప్పటికీ..


ఈ బిజీ ప్రపంచంలో.. మనిషి జీవితంలో ముఖ్యమైన అంశాల్లో ఒకటి కమ్యూనికేషన్. ప్రజలు దీని ద్వారా సులభంగా కనెక్ట్ అవుతున్నారు. ఈ రోజుల్లో టెలికామ్యూనికేషన్ వ్యవస్థ ఆర్థిక, రాజకీయ మరియు సామాజిక సంక్షేమంలో కీలక పాత్ర పోషిస్తుంది. కరోనా సమయంలో, లాక్‌డౌన్‌ల సమయాలలో ప్రజలు తమ స్నేహితులతో, బంధువులతో ఎక్కువగా కనెక్ట్ అయ్యారు. ప్రస్తుతం కమ్యూనికేషన్ జీవితంలో భాగమయిపోయింది. అందుకు అనుగుణంగా భారతదేశం 6 లక్షలకు పైగా గ్రామాల్లో 4జీ, 2 లక్షల గ్రామ పంచాయతీలను ఆర్టికల్ ఫైబర్‌లో అనుసంధానించబడి డిజిటల్ చేరికను తీసుకువచ్చాయి. అలాగే 680 జిల్లాలకు పైగా 5జి సేవలను కలిగి ఉంది. ఇది డిజిటల్ యుగం, టెలికమ్యూనికేషన్ పరిణామం లేకుండా జీవితం ఎలా ఉండేదో ఊహించుకోలేం. టెలికాం విప్లవం ఒక పేద దేశంలో ఒక విప్లవం, ఇది మనదేశ ఇమేజ్‌ను మార్చేసింది. ఈ విప్లవం దేశ ఆర్థిక శ్రేయస్సుకు, మానవుని సంక్షేమానికి ఎంతో దోహద పడింది. 2జి, 3జి, 4జి, 5జి టెక్నాలజీపై స్వారీ చేస్తున్న భారత్ వేగంగా దూసుకుపోతుంది.

ఈ కమ్యూనికేషన్‌తోనే.. భారతదేశంలో ఈనాడు రైతులు హైటెక్ పరిజ్ఞానాన్ని పొందుతున్నారు. విద్యార్థులకు, యువకులకు సాంకేతిక పరిజ్ఞానం చేరువవుతుంది. కమ్యూనికేషన్‌కి ఇంతటి ప్రాముఖ్యం ఉండటం చేతనే.. ఐక్యరాజ్య సమితి మే 17ని ప్రపంచ టెలికమ్యూనికేషన్ దినోత్సవంగా ప్రకటించింది. ఈ దినోత్సవం థీమ్ 'సస్టేనబుల్ డెవలప్‌మెంట్ కోసం డిజిటల్ ఇన్నోవేషన్' ప్రపంచ టెలికమ్యూనికేషన్ అండ్ ఇన్‌ఫర్మేషన్ సొసైటీ డే 2024 రోజు ప్రధాన లక్ష్యం ప్రజల కనెక్షన్ యొక్క ప్రాముఖ్యతను సురక్షితంగా ప్రదర్శించడం సాంకేతిక ద్వారా సామాజిక సంక్షేమం పొందేలా ప్రజల్లో అవగాహన కల్పించడం. అయితే, సాంకేతికత ఎంతో పెరిగినప్పటికీ.. ప్రజలలో సరైన క్రమశిక్షణ లేకపోవడం వలన కొన్ని నష్టాలు జరుగుతున్నాయి. సైబర్ నేరాల సంఖ్య రోజురోజుకు పెరుగుతున్నది.

ఈ టెక్నాలజీ మానవ జీవితాన్ని సౌకర్యవంతం చేస్తూనే.. కొంత హాని కలుగజేస్తుంది. బాల్య, కౌమార, యుక్త వయస్కుల శారీరక, మానసిక ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. ఎందరో పిల్లలు స్మార్ట్ ఫోన్లకు అతుక్కుపోవడం పట్ల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే యూకే ప్రభుత్వం ఇంగ్లాండ్ అంతటా పాఠశాలల్లో మొబైల్ ఫోన్‌ల వాడకం నిషేదించింది. రష్యా, స్వీడన్, ఫ్రాన్స్, నెథర్లాండ్స్, ఫిన్లాండ్, ఇజ్రాయిల్, గ్రీస్ మొదలైన దేశాలలో చరవాణులపై నిషేదాజ్ఞలను అమలు పరుస్తున్నారు. మనదేశంలోని 12 ఏండ్ల లోపు పిల్లలు 42% శాతం వరకు ప్రతిరోజు 2 నుండి 4 గంటలు ఫోన్‌స్క్రీన్‌కే అతుక్కుపోతున్నారని ఇటీవల 'హ్యాపీనెట్జ్' సంస్థ నిర్వహించిన సర్వేలో వెల్లడైంది. ఆ మధ్య లక్నోలో 'పబ్జీ' ఆడుకోనివ్వడం లేదన్న అక్కసుతో 16 ఏళ్ల కుర్రాడు, కన్నతల్లిని తుపాకీతో కాల్చి పారేశారు. ఇంటర్‌నెట్‌కు అలువాటు పడిన పిల్లలు గంటల తరబడి అంతర్జాల వీక్షణానికి బానిసలైపోయి, దుర్బల మనస్కులై నేరాల ఊబిలో దిగబడిపోతున్నారు. 10 ఏళ్ళ వయస్సులో స్మార్ట్‌ఫోన్స్‌కు అలవాటు పడ్డ అమ్మాయిల్లో సగం మంది యుక్తవయస్సుకు వచ్చేసరికి వివిధ మానసిక రుగ్మతల బారిన పడుతున్నారని మానసిక నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల కుటుంబ, మానవ సంబంధాలు దెబ్బతింటున్నాయి. సెల్‌ఫోన్, కంప్యూటర్ ద్వారా జరిగే నేరాలను అరికట్టడానికి, సోషల్ మీడియాపై పోలీసుల నియంత్రణ ఉండాలి. మైనర్లకు రోజుకు రెండు గంటలకు స్మార్ట్‌ఫోన్‌ను పరిమితం చేయడం. ఆరోగ్యకరమైన వ్యాపకాలు, క్రీడల వైపు పిల్లల మనస్సు మళ్ళించడం. ఖాళీ సమయంలో పిల్లలను ఆన్‌లైన్ గేమ్స్‌కు బదులుగా ఆరుబయట ఆడేలా, వ్యాయామం చేసేలా ప్రోత్సహించాలి. ఫోన్లు, ట్యాబ్‌లు, ల్యాప్‌టాబ్‌లకు అతుక్కుపోకుండా పుస్తక పఠనాన్ని పిల్లలకు అలవాటు చేయాలి. ఆ బాధ్యత తల్లిదండ్రులపై మరియు ఉపాధ్యాయులపై ఎంతో ఉన్నది. బంగారు భవిష్యత్‌ను ఛిద్రం చేస్తున్న స్మార్ట్‌ఫోన్ల ఉచ్చులో చిక్కుకోవడం ఆత్మహత్య సదృశమని ప్రజలకు జనచేతన కార్యక్రమం ద్వారా ప్రభుత్వం విశేష ప్రాధాన్యం ఇచ్చి ప్రచారం చేయాలి.

# మహిళా బిల్లుతోనే సమానత్వం!

అవనిలో సగం, ఆకాశంలో సగమైన స్త్రీని ఆదిపరాశక్తిగా కొలిచే మన సమాజంలో ఆమె తన ఉనికి కోసం ప్రతిసారి ప్రయత్నించాల్సి వస్తుంది. అయితే అవకాశాలు అందివస్తే తాము ఎవరికి తీసిపోమని కొందరు స్త్రీలు అత్యున్నత పదవులకు సైతం అర్హతలు సాధించి నిరూపిస్తున్నారు. కానీ సగటు మహిళలు మాత్రం అనునిత్యం అగచాట్లు పడుతూనే ఉన్నారు. కానీ పురుషులతో సమానంగా స్త్రీలకు రాజకీయ, ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక హక్కులు కల్పించే చట్టాలు అమలైతే తప్ప రాజ్యాంగంలో పేర్కొన్న సమానత్వం సాధించలేమనేది వాస్తవం. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన మొదట్లో భారతీయ మహిళలు రాజకీయ రంగంలో పురుషులతో సమానంగా పోటీపడి రాణించగలిగారు. అలాంటి వారిలో ముఖ్యులు దేశప్రధానిగా సేవలందించిన శ్రీమతి ఇందిరాగాంధీ. ఆమె సమకాలీన సమాజంలో గొప్ప పరిపాలన దక్షురాలిగా పేరుగాంచారు. ఈ క్రమంలోనే మరికొంత మంది స్త్రీలు రాయబారులుగా, గవర్నర్లుగా, స్పీకర్లుగా, ముఖ్యమంత్రులుగా, మంత్రులుగా ఆ పదవులకే వన్నె తెచ్చారు. వీరిని ప్రేరణగా తీసుకొని రాజకీయాలలోకి రావాల్సిన నేటి భారతీయ మహిళల పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. స్వాతంత్ర్యం సిద్ధించి 76 సంవత్సరాలు దాటినా దేశానికంతటికీ చట్టాలు చేసే అత్యున్నత సభలలో వారి సంఖ్యను చూసిన, చట్టసభల ప్రాతినిధ్య ఎన్నికల పోటీలో నిలబెట్టడానికి పార్టీలు కేటాయించిన సీట్లను చూసినా ఆశ్చర్యం కలగక మానదు.



భారతదేశపు మొదటి రెండు సార్వత్రిక ఎన్నికలలో లోక్‌సభకు పోటీ చేసిన మహిళా అభ్యర్థుల సంఖ్య 45. అది 2019,17వ లోక్‌సభ ఎన్నికల నాటికి 726కి చేరింది. ఇది మొత్తం అభ్యర్థుల్లో కేవలం 9 శాతం. మరోవైపు లోక్‌సభకు పోటీ చేస్తున్న పురుష అభ్యర్థుల సంఖ్య 1957లో 1,474 ఉండగా, 2019 నాటికి 7,322 వరకు పెరిగింది. ప్రస్తుత 18వ లోక్‌సభకు జరుగుతున్న ఎన్నికలలో ఇప్పటి వరకు నాలుగు దశలు పూర్తయ్యాయి. మొత్తం 381 లోక్‌సభ స్థానాలకు ఎన్నికల నిర్వహణ పూర్తయింది. ఈ మొత్తం సార్వత్రిక ఎన్నికల్లో అన్ని పార్టీల తరపున పోటీ చేస్తున్న మహిళా అభ్యర్థుల సంఖ్య వెయ్యి కూడా దాటేలా లేదు. దేశ జనాభాలో 58 కోట్లకు పైగా ఉన్న మహిళలను చట్ట సభల్లో పోటీ చేయించేందుకు పార్టీలు కేటాయించే సీట్లు అంతంత మాత్రమే. దేశంలో ప్రధాన పార్టీలైన భారతీయ జనతా పార్టీ ప్రకటించిన సీట్లలో 16 శాతం, జాతీయ కాంగ్రెస్ 13 శాతం మహిళా అభ్యర్థులకు కేటాయించారు. ప్రధాన పార్టీలే మహిళలకు సీట్లు కేటాయించే విషయంలో ఇలా ఉంటే మిగతా పార్టీల సంగతేంటో మనం ఊహించవచ్చు. తెలంగాణ రాష్ట్రంలోని 17లోక్‌సభ స్థానాలకు 525మంది అభ్యర్థులు పోటీ పడగా.. ఇందులో ప్రధాన పార్టీలు మహిళలకు కేటాయించిన సీట్లు కేవలం ఆరు. తెలంగాణలో పోటీ చేస్తున్న మొత్తం మహిళా అభ్యర్థులు రెండు శాతం దాటడం లేదు. ఇక ఇందులో గెలిచి లోక్ సభలో అడుగు పెట్టేది ఎందరో..! మహిళలకు కేటాయించిన సీట్లలో వారు గెలిచిన సంఖ్యే లోక్ సభలో వారి ప్రాతినిధ్యాన్ని చూపిస్తుంది. పోటీలో ఉన్నంత మాత్రాన వారు ఎన్నికైనట్లు కాదు. 17వ లోక్ సభకు 726 మంది మహిళా అభ్యర్థులలో పోటీ చేస్తే కేవలం 78 మంది మాత్రమే గెలిచారు. ఇది మొత్తం సభలో 14.4 శాతం. అలాగే ఇప్పుడున్న రాజ్యసభలో మహిళా సభ్యుల సంఖ్య కేవలం 11 శాతానికి పరిమితం అయింది. ప్రస్తుతం నిర్వహించబడుతున్న లోక్ సభ ఎన్నికలలోను గెలిచే మహిళా అభ్యర్థుల సంఖ్య కొంచెం అటు ఇటుగా మారినా, 15 శాతానికి మించదనేది నిర్వివాదాంశం. మొత్తం పార్లమెంట్లో సభ్యుల సంఖ్య 790 ఉంటే, మహిళా ప్రతినిధుల సంఖ్య ఎప్పుడూ రెండంకెలు దాటలేదు. ఎన్నో అంతరాలు, అవాంతరాలు, అసమానతలు వీటన్నింటినీ అధిగమించాలంటే మహిళలు విధాన నిర్ణయాలలో భాగస్వాములు కావడం తప్ప వేరే మార్గం లేదు. మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు అయ్యేవరకు చట్టసభల్లో వారికి దక్కాల్సిన వాటా దక్కేలా లేదు. మహిళా రిజర్వేషన్ బిల్లు గత సంవత్సరం పార్లమెంటు ఆమోదం పొందినా.. అమలయ్యేది మరో ఐదేళ్లకు కాబట్టి 2029 వరకు వారికి కేటాయించిన 33 శాతం రిజర్వేషన్ అమలు కాదనేది జగమెరిగిన సత్యం. అంతవరకు వారి అసంపూర్ణ ప్రాతినిధ్య సభలనే మనం చూడాల్సి వస్తుంది

# స్థానిక వార్తలు

## శంషాబాద్ ఎయిర్ పోర్ట్ పోలీస్ స్టేషన్‌కు కూతవేటి దూరంలో కత్తితో దాడి

### బ్రిడ్జి కింద సర్వీస్ రోడ్డులో బైక్ కోసం ఇరువర్గాలు గోడవ

**శంషాబాద్ :** శంషాబాద్ ఎయిర్పోర్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలో కొంతమంది యువకులు అర్ధరాత్రి కత్తులతో సంచరిస్తు దాడులను చేయడం కలకలం రేపింది. ఎయిర్ పోర్టు బావర్చీ దగ్గర ఘటన జరింది. తన బైకు అడ్డుగా ఉన్న బైకును తీయమన్నందుకు ఇది వర్గాలు నెట్టుకోవడం తో గొడవ మొదలయింది. వారిని వద్దని సముదాయించేందుకు వెళ్లిన స్థానిక ఆటో డ్రైవర్ సురేష్ పై కత్తితో తలపై దాడి చేయడంతో తీవ్రంగా రక్తస్రావం జరిగింది. అతడిని స్థానికులు ఆసుపత్రికి తరలించారుర. ఆటో డ్రైవర్ సురేష్ తలకు బలమైన రక్త గాయాలు కావడం తో విషయం తెలుసుకున్న స్థానికులు పెద్ద ఎత్తున పోలీస్ స్టేషన్ కు వచ్చి అందోళనకు దిగారు. దాడికి పాల్పడిన వారిలో ముగ్గురు యువకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మిగత పారిపోయిన వారిని పట్టుకునేందుకు పోలీసులు టెక్నికల్ ఆధారాలతో దర్యాప్తు చేస్తున్నారు. ఎయిర్పోర్ట్ బావర్చి హోటల్ లో ప్రతిరోజు నిబంధనలకు విరుద్ధంగా అర్ధరాత్రి రెండు గంటల వరకు నడుస్తుంది. పలు సార్లు ఇక్కడ గొడవలు జరుగుతన్నా ఈ హోటల్ పై ఇప్పటివరకు ఎలాంటిచర్యలుతీసుకోకపోవడం పై స్థానిక పోలీసులపై పలువిమర్శలు చేస్తున్నారు స్థానికులుల

## కోనరావుపేటలో రైతుల అందోళన

**సిరిసిల్ల :** రాజన్నసిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండల కేంద్రంలో ధాన్యం కొనుగోలు చేయాలని రైతులు ధాన్యం బస్తాలు రోడ్డుపై వేసి రైతులు బైఠాయించాలి. 45 రోజులుగా కొనుగోలు కేంద్రానికి ధాన్యాన్ని తీసుకువచ్చినప్పటికీ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలని రైతుల డిమాండ్ చేసారు.

## తంగళ్ళపల్లి మండలంలో పిడుగుపాటుతో ఒకరు మృతి

### వర్షానికి జలమయమైన పాత బస్టాండ్ ప్రాంతం నీట మునిగిన వాహనాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న పాదచారులు

**సిరిసిల్ల :** సిరిసిల్ల పట్టణంలోని పాత బస్టాండ్, సంజీవయ్య నగర్ ప్రాంతం గురువారం కురిసిన కొద్దిపాటి వర్షానికి జలమయమయ్యాయి. సుమారు అరగంటసేపు కురిసిన వర్షానికే సంజీవయ్య నగర్ కమాన్ ప్రాంతంలో వాహనాలు నీట మునిగిపోయాయి. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మరోవైపు ప్రైవేటు ఆసుపత్రుల ప్రాంతం కావడంతో ఆసుపత్రులకు వచ్చే రోగులతో పాటు వారి బంధువులు వరదనీటిలో నడవలేక అసహనానికి గురవుతున్నారు. పాత బస్టాండు ప్రాంతం కూడా వర్షపు నీటితో కొద్దిసేపు జలమయమైంది.బస్టాండ్ ఎదురుగా ఉన్న రుచి హోటల్ ముందు భారీగా వరద నీరు నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తంగళ్ళపల్లి మండలంలో పిడుగుపాటుతో ఒకరు మృతి చెందారు. -ప్రతిసారి ఇదే పరిస్థితి వర్షం పడ్డ ప్రతిసారి సిరిసిల్లలోని పాత బస్టాండ్, సంజీవయ్య నగర్ ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. ఇంకాస్త భారీ వర్షం అయితే పట్టణంలోని వెంకంపేట, ప్రగతి నగర్ వాసుల ఇళ్లలోకి వరద నీరు ముంచేత్తుతోంది.మున్సిపల్ అధికారులు ప్రణాళిక లోపంతో ఇష్టారాజ్యంగా నిర్మించిన మురికి కాలువలు,రోడ్ల వల్ల ఈ పరిస్థితి దాపురించింది. గతంలో ఎంతో భారీ వర్షం పడితే కానీ ముంపు మాట వినని సిరిసిల్ల ప్రాంతం ఇప్పుడు చిన్నవర్షానికి గజగజలాడిపోతోంది. ముంపు ప్రభావిత ప్రాంతాలైన సంజీవయ్య నగర్, ప్రగతి నగర్, అశోక్ నగర్,వెంకంపేట, పాత బస్టాండ్ ఏరియా,శ్రీనగర్ కాలనీలో అయితే వర్షం పడితే చాలు వరద ముంచుకొస్తుందేమోనన్న ఆందోళనలతో భయభ్రాంతులకు గురవుతున్నారు. గత మూడు సంవత్సరాలుగా సిరిసిల్లలో ఇదే పరిస్థితి కొనసాగుతోంది.వరదలు అడ్డుకునేందుకు మునిసిపల్ శాఖ చేపట్టిన పనులు ఏమి సత్ఫలితాలను ఇవ్వడం లేదు.

## మోడీ ప్రచారానికి చంద్రబాబు

**న్యూఢిల్లీ :** ప్రధాని మోదీ తరఫున చంద్రబాబు ప్రచారానికి వెళ్తారా? వారణాసిలో పర్యటిస్తారా? అక్కడ తెలుగువారిని ప్రభావితం చేస్తారా? ఇప్పుడు పొలిటికల్ సర్కిల్లో ఇదే చర్చ నడుస్తోంది. తెలుగు వారు ఎక్కడ ఉన్నా.. అక్కడ చంద్రబాబుకు ఇమేజ్ ఉంది. ఇది చాలా సందర్భాల్లో స్పష్టమైంది. రాజకీయాల వల్ల ఏపీ ప్రజలు చంద్రబాబు విషయంలో భిన్నంగా ఆలోచించినా.. ఇతర ప్రాంతాల్లో ఉండే తెలుగు వారు మాత్రం సదాభిప్రాయంతో ఉంటారు. అందుకే బిజెపి చంద్రబాబు సేవలను ఉపయోగించుకోవాలని చూస్తోంది. వారణాసిలో చంద్రబాబుతో ప్రచారం చేయిస్తే తెలుగు ప్రజలను ఆకర్షించవచ్చని భావిస్తోంది. అందుకే ప్రధాని మోదీ స్వయంగా చంద్రబాబును ప్రచారం చేయాలని ఆహ్వానించినట్లు ప్రచారం జరుగుతోంది. వారణాసిలో జరిగిన ప్రధాని మోదీ నామినేషన్ కార్యక్రమానికి పవన్ తో పాటు చంద్రబాబు హాజరయ్యారు. ప్రధానికి శుభాకాంక్షలు తెలిపారు. ఆత్మీయంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఏపీ ఎన్నికల్లో మీరు కష్టపడ్డారని.. ఆ కష్టానికి తగ్గ ప్రతిఫలం జూన్ 4న చూడబోతున్నారని ప్రధాని మోదీ చంద్రబాబుతో అన్నారు. అంతటితో ఆగకుండా అంతటి ఎండల్లో కష్టపడ్డారని.. నాకోసం ప్రచారం చేయగలరా? అని చంద్రబాబును ప్రధాని మోదీ అడిగినట్లు తెలుస్తోంది. అయితే ప్రధాని నోటి నుంచి ఈ తరహా మాటలు వినేసరికి చంద్రబాబుకు ఏం చెప్పాలో తెలియలేదని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. చంద్రబాబు తప్పకుండా వారణాసి వెళ్లే అవకాశం ఉందని.. అక్కడఉపాధి, వ్యాపారాల నిమిత్తం చాలామంది తెలుగువారు స్థిరపడినట్లు తెలుస్తోంది. చంద్రబాబు వారణాసి వెళ్తే వారంతా ఎన్డీఏకు మద్దతు తెలుపుతారని ఒక అంచనాకు వచ్చినట్లు సమాచారం.ఏపీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు చురుగ్గా పాల్గొన్నారు. మార్చి 27 నుంచి.. మే 11 వరకు మొత్తం 90 సభల్లో చంద్రబాబు పాల్గొన్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. మధ్యలో రాజకీయ వ్యూహాలు, సీట్ల సర్దుబాట్లు వంటి అంశాల్లో కూడా బిజీబిజీగా గడిపారు. ఈ విషయం తెలుసుకునే కాబోలు ప్రధాని మోదీ చంద్రబాబుతో ఆ మాటలు అన్నట్లు టిడిపి వర్గాలు భావిస్తున్నాయి. అయితే వారణాసిలో ఏడో విడత పోలింగ్ జరగనుంది. అయితే ప్రధాని విన్నపం మేరకు చంద్రబాబు వారణాసికి వెళ్లే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ప్రధాని మోదీ తో పాటు ప్రచారం చేసే అవకాశాన్ని చంద్రబాబు జారవిడుచుకోరని.. బిజెపితో ప్రత్యేక బంధాన్ని ఏర్పరచుకునేందుకు ప్రయత్నిస్తారని విశ్లేషకులు సైతం అభిప్రాయపడుతున్నారు. చంద్రబాబు వారణాసి లో ఎన్నికల ప్రచారానికి సంబంధించి అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

## కుప్పంలో భారీ పోలింగ్ ఎవరి వైపు ఓటరు

**తిరుపతి :** కుప్పం నియోజకవర్గంలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడును ఈసారి ఓడిస్తామని వైసీపీ శపథం చేసింది. అలాగే లక్షకు పైగా మెజారిటీతో కుప్పంలో ఈసారి గెలుస్తానని చంద్రబాబు ప్రతిన బూనారు. దీంతో కుప్పం నియోజకవర్గంలో ఎవరి మాట నెగ్గుతుందన్న ఉత్కంఠ సర్వత్రా నెలకొంది. అందుకే కుప్పంలో మెజారిటీపై కూడా భారీ స్థాయిలో బెట్టింగ్ లు జరుగుతున్నాయి. అందుకే కుప్పం నియోజకవర్గం వైపు అందరి చూపు ఉంది. చంద్రబాబుకు వచ్చే మెజారిటీ ఎంత? అన్న దానిపై టీడీపీ నేతల్లో టెన్షన్ నెలకొండగా, ఈసారి కుప్పం కోటను ఛేదిస్తామని వైసీపీ నేతలు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో కుప్పం నియోజకవర్గంలో భారీగా పోలింగ్ నమోదు కావడంతో ఎవరికి అడ్వాంటేజీ అన్నది తేలకుండా ఉంది కుప్పం నియోజకవర్గం అంటే చంద్రబాబుకు అడ్డా. ఆయన ఏడుసార్లు ఈ నియోజకవర్గం నుంచి విజయం సాధించారు. ఈసారి గెలిస్తే రికార్డు స్థాయిలో వేరెవరూ వరసగా గెలవనన్ని సార్లు చంద్రబాబు గెలిచి రికార్డు సృష్టించినట్లే అవుతుంది.

# అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపడుతున్న పనులను త్వరగా పూర్తి చేయాలి





**– జిల్లా పాలనాధికారి రాజర్షి షా**

**వాస్తవ నేస్తం,ఆదిలాబాద్:** అమ్మ ఆదర్శ పాఠశాలల్లో జరుగుతున్న కనీస మౌలిక వసతులకు సంబంధించిన పనులను జూన్ 10 లోగా పూర్తిచేయాలని జిల్లా పాలనాధికారి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశం మందిరంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశం వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపడుతున్న పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ.. జిల్లాలో అమ్మా ఆదర్శ పాఠశాలల్లో త్రాగునీటి సౌకర్యం, టాయిలెట్స్, ఎలక్ట్రిసిటీ, పెయింటింగ్, బెంచీలు. గ్రీన్ చాక్ బోర్డు, మేజర్ మైనర్ మరమ్మత్తులు, పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు చేపట్టవలసిన పనులను త్వరితగతిన పూర్తిచేయాలని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపడుతున్న పనులు నాణ్యతలో రాజీ పడకుండా పనులు చేయాలని, పాఠశాలల్లో త్రాగునీటి సమస్య లేకుండా చూడాలని తెలిపారు. ఈ క్రమంలో మండలాల వారీగా ఒక్కొక్కరిని వారి పరిధిలో ఉన్న పాఠశాలల పురోగతిని అడిగి తెలుసుకొని, ఎక్కడెక్కడ ఇంకా పనులు ప్రారంభించ లేదో త్వరగా ప్రారంభించి జూన్ 10 లోగా పూర్తి చేయాలని, జూన్ 12న పాఠశాలలు ప్రారంభించబడతాయి కనుక పనులన్నీ పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ అభిజ్ఞాన్, డిఈవో ప్రణీత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నిస్సహాయ స్థితిలో గులాబీ బాస్




**వరంగల్ :** ఒకప్పుడు పార్టీలో ఆయన చెప్పిందే శాసనం.. యావత్ బీఆర్ఎస్ పార్టీకి ఆయనో శిఖరం. ఆయనే గులాబీ దళపతి, మాజీ సీఎం కేసీఆర్. అధికారంలో ఉన్నప్పుడు పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని ఎమ్మెల్సీ రాములు నాయక్ ను పార్టీ నుంచి గెంటేశారు. కుంభకోణం ఆరోపణలపై అప్పటి వైద్య ఆరోగ్యశాఖ మంత్రి రాజయ్యను బర్త్ రఫ్ చేశారు. తనకు వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని ఈటల రాజేందర్ ని కూడా దూరం పెట్టారు కేసీఆర్. అలాగే పార్టీ నిబంధనలు అతిక్రమిస్తున్నారని బాబూమోహన్ ను బయటకు వెళ్లేలా చేశారు. ఇలా చెప్పుకుంటూ పోతే కేసీఆర్ క్రమశిక్షణ పేరుతో చాలా మంది నేతలనే దూరం చేసుకున్నారు. వాళ్లందరిక చుక్కలు చూపించిన కేసీఆర్ ప్రస్తుతం పార్టీ వర్గాలపై పట్టు కోల్పుతున్నట్లు కనిపిస్తోంది. త్వరలో జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా అందరూ సమన్వయంతో పనిచేయాలని భావించి తెలంగాణ భవన్ లో ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాకు చెందిన నేతలు, కార్యకర్తల కీలక సమావేశం నిర్వహించారు కేసీఆర్. ఈ నెల 27న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ జరగనుంది. ఇక ఈ పదిరోజుల్లో ఆయా జిల్లాల నేతలు, కార్యకర్తలు అనుసరించాల్సిన ప్రచార వ్యూహాలు, ప్రణాళికలపై కీలక సమావేశం నిర్వహించారు. పట్టభద్రుల నియోజకవర్గ పరిధిలో ఉన్న 130 మంది ముఖ్యనేతలు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు అందరూ సమావేశం కావాలని ఆదేశించారు. అయితే ఈ కీలక సమావేశానికి మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, కీలక నేతలు, కార్యకర్తలు డుమ్మా కొట్టారు. కేవలం 60 మంది మాత్రమే హాజరయ్యారు. అంటే సగం కన్నా తక్కువే. గతంలో నాలుగు పర్యాయాలు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో గెలుస్తూ వచ్చిన బీఆర్ఎస్ కు ఈ ఊహించని షాక్ తగిలినట్లయింది.బీఆర్ఎస్ పార్టీ చీఫ్ కేసీఆర్ ఆదేశాలను కూడా లెక్కచేయనంతగా తయారైన మాజీల తీరుతో కేసీఆర్ సైతం షాక్ కు గురైనట్లు విమర్శకులు చెబుతున్నారు. వాస్తవానికి మూడు ఉమ్మడి జిల్లాలైన ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లా పరిధిలో గత అసెంబ్లీ ఎన్నికలలో బీఆర్ఎస్ కేవలం భద్రాచలం, స్టేషన్ ఘన్పూర్, జనగాం, సూర్యాపేట సెగ్మెంట్లలో మాత్రమే విజయం సాధించింది. ఉన్న ఈ నలుగురిలో భద్రాచలం, స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరారు. ప్రస్తుతానికి జనగాం, సూర్యాపేటకు చెందిన ఎమ్మెల్యేలు మాత్రమే పార్టీలో ఉన్నారు. అయితే ఈ సమావేశానికి మాజీ మంత్రులు పువ్వాడ అజయ్, సత్యవతి రాథోడ్, జగదీశ్ రెడ్డి వంటి సీనియర్ నేతలు పాల్గొన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్‌రెడ్డి, గండ్ర వెంకటరమణారెడ్డి, చల్లా ధర్మారెడ్డి, ఎమ్మెల్సీలు రవీందర్‌రావు, పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, బసవరాజు సారయ్య, కార్పోరేషన్ మాజీ ఛైర్మన్లు వాసుదేవరెడ్డి, నాగూర్ల వెంకటేశ్వర్లు, యాదవరెడ్డి, నాయకులు బొల్లం సంపత్ కుమార్, వై. సతీష్ రెడ్డి తదితరులు రాలేదు. ఖమ్మం నుంచి మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య, ఉపేందర్‌రెడ్డి తదితరులు కూడా ఈ సమావేశానికి రాలేదు. ఉమ్మడి నల్లగొండ నుంచి మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, కార్పొరేషన్ మాజీ చైర్మన్లు పల్లె రవికుమార్ గౌడ్, దూదిమెట్ల బాలరాజుయాదవ్, పలువురు సీనియర్ నేతలు దూరంగా ఉన్నారు.ఎమ్మెల్సీ పట్టభద్రుల నియోజకవర్గ అభ్యర్థి ఎంపిక సమయంలో సంప్రదించలేదని, పల్లా రాజేశ్వర్ రెడ్డి, జగదీష్ రెడ్డి అలిగినట్లు సమాచారం. మళ్లీ అభ్యర్థి ఎంపికలో కేసీఆర్ ఏకపక్ష ధోరణి అవలంబించారని..కనీసం మాటవరసకైనా తమతో చర్చించలేదని అలిగి ఈ ఇద్దరు నేతలూ సమావేశానికి దూరం అయ్యారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఎమ్మెల్సీ ఎన్నికలకు ముందు కీలక నేతలు హాజరుకాకపోవడం పార్టీలో సర్వత్రా చర్చనీయాంశమైంది. పార్టీ అధిష్టానానికి తలనొప్పిగా మారింది. అయితే సమస్యను పరిష్కరిస్తారా..? లేకుంటే చూసిచూడనట్లుగానే వ్యవహరిస్తారా అనేది హాట్ టాపిక్‌గా మారింది. సిట్టింగ్‌ను నిలుపుకోవాలంటే నేతలను కలుపుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పార్టీ నేతలు అభిప్రాయపడుతున్నారు.కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అందరినీ ఒక ఆట ఆడుకున్నారు. పార్టీలో ఏమాత్రం తేడా అనిపించినా వెంటనే చర్యలకు ఉపక్రమించేవారు. ఎంతటి వారైనా సరే ఉపేక్షించేవారు కాదు. క్రమశిక్షణను పదేళ్లపాటు పకడ్బందీగా అమలు చేసిన కేసీఆర్.. ఇప్పుడు పార్టీపై పట్టు కోల్పోతున్న దాఖలాలు కనిపిస్తున్నాయి. నేతలు తమ వ్యవహార శైలితో లైన్ దాటుతున్నప్పటికీ కెసిఆర్ ఏమీ చేయలేకపోతున్నారు. జస్ట్ ఒక ప్రేక్షకుడిగా చూస్తుండి పోతున్నారు. అధికారం కోల్పోవడంతో కీలక నాయకులు మొత్తం కాంగ్రెస్ పార్టీలోకి జంప్ అయ్యారు. ఉన్న ఎమ్మెల్యేలలో కొంతమంది కండువా మార్చేందుకు సిద్ధంగా ఉన్నారు. తనకు అత్యంత సన్నిహితులైన నేతలు పార్టీ వీడుతుంటే.. కేసీఆర్ నిస్సహాయ స్థితిలో ఉన్నారు

# వీసా దారులకు గుడ్ న్యూస్




**హైదరాబాద్ :** ఉద్యోగం కోల్పోయిన వీసా హోల్డర్ల కోసం ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్ అమెరికా తాజా మార్గదర్శకాలను జారీ చేసింది. గూగుల్, టెస్లా, వాల్‌మార్ట్ వంటి ప్రధాన అమెరికన్ సంస్థలు ఇటీవల లేఆఫ్స్ ప్రకటించాయి. దీంతో చాలా మంది కార్మికులు తమ ఉద్యోగాలు కోల్పోయారు. ఈ ప్రభావం యూఎస్‌లో సెటిల్ అయిన ఇండియన్ టెక్ కార్మికులపై కూడా పడింది.అయితే, జూఅమో కొత్త మార్గదర్శకాలను జారీ చేసింది. జూలో తమ బసను పొడిగించుకునే అవకాశం కల్పించింది. ఉద్యోగం కోల్పోయిన ఊ-1ః వీసా దారులకు 60-రోజుల గ్రేస్ పీరియడ్ కల్పించింది. అయితే జూఅమో గ్రేస్ పీరియడ్ ముగిసిన తర్వాత ఏమి చేయాలనే ప్రక్రియను వివరించింది.

వలసేతర స్థితి మార్పు కోసం దరఖాస్తును ఫైల్ చేసుకోవచ్చు.

స్థితి సర్దుబాటు కోసం దరఖాస్తు పెట్టుకోవచ్చు.

**'బలవంతంగా పరిస్థితుల' ఉపాధి అధికార పత్రం కోసం దరఖాస్తును చేయవచ్చు.**

యజమానిని మార్చడానికి పిటిషన్ వేసుకోవచ్చు.

కొత్త యజమాని కోసం పని చేస్తున్నట్లయితే.. ఊ-1ః వలసేతర వ్యక్తులు అనుసరించాల్సిన నియమాలను కూడా జూఅమో వివరించింది. వీసా-హోల్డర్ ఉద్యోగాలను మార్చాలనుకుంటే.. వారి కొత్త యజమాని తప్పనిసరిగా ఫారమ్ ఎ-129ని నింపి సంబంధిత అధికారులకు పంపాలి. వ్యక్తి సమర్పించిన వెంటనే వారి కొత్త యజమాని కోసం పని చేయడం ప్రారంభించవచ్చు. ఉద్యోగాలను మార్చడానికి ముందు ఆమోదం కోసం వేచి ఉండాల్సిన అవసరం లేదు.ఫారమ్ ఎ-485ని సమర్పించడం ద్వారా శాశ్వత నివాసి (గ్రీన్ కార్డ్ హోల్డర్) అయ్యేందుకు దరఖాస్తు చేసి, కనీసం 180 రోజులు ఆమోదం కోసం వేచి ఉంటే, వారు అంతర్లీన పిటిషన్‌ను (ఫారమ్ ఎ-140) కొత్త ఉద్యోగ ఆఫర్‌కి తరలించవచ్చు ఒకే యజమానితో లేదా వేరే వారితో ఒకే రకమైన పని చేసుకోవచ్చని జూఅమో తెలిపింది.యజమాని స్పాన్సర్‌షిప్ అవసరం లేకుండా వలస వీసాల కోసం దరఖాస్తు చేసుకోగల కార్మికులు తమ స్థితిని సర్దుబాటు చేసుకోవాలనుకునే సమయంలోనే వారి వీసాల కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. వారి స్థితి సర్దుబాటు కోసం ఎదురు చూస్తున్నప్పుడు, వారు జూలో ఉండి, ఉపాధి అధికార పత్రాన్ని (ఇంఆ) పొందవచ్చు. వారు పెద్ద ఇబ్బందులను ఎదుర్కొంటున్న సందర్భాల్లో ఉపాధి ఆధారంగా వలస వీసా పిటిషన్‌ను మంజూరు చేసినట్లయితే.. వారు ఏడాది ఎంప్లాయ్‌మెంట్ ఆథరైజేషన్ డాక్యుమెంట్ (ఇంఆ)కి అర్హత పొందవచ్చు.

# నానబెట్టిన ఎండుద్రాక్ష నీరే కదా అని పారేస్తున్నారా?

నానబెట్టిన బాదం, వాల్ నట్స్ ను ఉదయాన్నే తినే అలవాటు చాలా మందికి ఉంటుంది. ఇందులో ఎండు ద్రాక్ష కూడా ఉంటుంది. నానబెట్టిన ఎండుద్రాక్ష ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది.కానీ చాలా సందర్భాలలో నానబెట్టిన ఎండుద్రాక్షను తింటారు. కానీ నీటిని పారేస్తుంటారు. కానీ అసలు పొరపాటు ఇక్కడే చేస్తుంటారు. పోషకాహార నిపుణుల అభిప్రాయం ప్రకారం, నానబెట్టిన ఎండు ద్రాక్ష ఎంత పోషకమైనదో.. నీరు కూడా అంతే. ఎండుద్రాక్ష నానబెట్టిన నీరు డిటాక్స్ వాటర్‌గా పనిచేస్తుంది. ఇది శరీరంలో పేరుకుపోయిన టాక్సిన్స్ ను బయటకు పంపుతుంది. ఎండుద్రాక్ష నానబెట్టిన నీరు శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచడంలో సహాయపడుతుంది. ఈ నీరు జీర్ణక్రియకు కూడా సహాయపడుతుంది. ఎండుద్రాక్షను నీటిలో నానబెట్టి తాగడం వల్ల కలిగే ప్రయోజనాలను చూడండి. నానబెట్టిన ఎండుద్రాక్షను ఎప్పుడూ పారేయకండి. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇది ఫ్రీ రాడికల్స్ నుండి శరీరాన్ని రక్షిస్తుంది. ఈ నీటిలో ఉండే విటమిన్లు, మినరల్స్ రోగనిరోధక శక్తిని కూడా మెరుగుపరుస్తాయి. ఎండుద్రాక్ష నానబెట్టిన నీటిని డిటాక్స్ వాటర్‌గా తాగడం వల్ల శరీరంలో శక్తి స్థాయిలు పెరుగుతాయి. శారీరక మంట తగ్గుతుంది. కాలేయ పనితీరు మెరుగుపడుతుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. అలాగే బరువును తగ్గిస్తుంది. మీరు అధిక రక్తపోటుతో బాధపడుతున్నట్లయితే, మీరు తప్పనిసరిగా నీటిలో నానబెట్టిన ఎండుద్రాక్షను తీసుకోవాలి. ఈ నీటిలో పొటాషియం ఉంటుంది. ఇది రక్తపోటును అదుపులో ఉంచుతుంది. అంతేకాకుండా, ఈ పానీయంలో ఐరన్ ఉంటుంది. ఇది రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయిని పెంచడంలో సహాయపడుతుంది. మీరు మలబద్ధకంతో బాధపడుతుంటే, నీటిలో నానబెట్టిన ఎండుద్రాక్షను తాగండి. ఈ పానీయంలో ఉండే ఫైబర్ జీర్ణవ్యవస్థ, ప్రేగుల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఎండుద్రాక్ష నానబెట్టిన నీరు శరీరంలో పేరుకుపోయిన అన్ని కాలుష్య కారకాలను బయటకు పంపడానికి సహాయపడుతుంది. 10-15 ఎండుద్రాక్షలను ఒక కప్పు నీటిలో రాత్రంతా నానబెట్టండి. మరుసటి రోజు ఉదయం నానబెట్టిన ఎండుద్రాక్షను తినండి. దానితో ఎండుద్రాక్ష నానబెట్టిన నీటిని తాగండి.



## పోషకాల దానిమ్మ.. ఈ సమస్యలున్న వారు తినకూడదంట..



పండ్లు మన ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. రెగ్యులర్‌గా పండ్లు తినేవారికి జబ్బులు అంత తేలికగా దరిచేరవు. అందుకే.. వైద్యులు పండ్లను తినాలని సూచిస్తుంటారు.ఎందుకంటే.. పండ్లలో పోషకాలతోపాటు.. వ్యాధులను నివారించే లక్షణాలను కలిగి ఉంటాయి.. అలాంటి పండ్లలో దానిమ్మ ఒకటి.. దానిమ్మ పండు.. చాలా రుచిగా.. తీపిగా ఉంటుంది. ఇది అనేక వ్యాధుల నివారణకు కూడా ఉపయోగపడుతుంది. రక్తహీనత, పలు సమస్యల నివారణకు దానిమ్మపండు తినాలని వైద్యులు సూచిస్తున్నారు. దానిమ్మ పండులో విటమిన్ సి, బి ఉంటాయి. ఇందులో మెగ్నీషియం, పొటాషియం, ఫాస్పరస్, సెలీనియం, జింక్ పుష్కలంగా ఉన్నాయి. అయితే.. దానిమ్మ పండు తినడం వల్ల కలిగే ప్రయోజనాలతో పాటు, కొన్ని నష్టాలు కూడా ఉన్నాయి. దానిమ్మ తినడం వల్ల కలిగే లాభాలు, నష్టాలు ఏంటో తెలుసుకోండి.. దానిమ్మలో యాంటీ ఆక్సిడెంట్ గుణాలు ఉన్నాయి. ఇతర పండ్ల రసాల కంటే దానిమ్మ రసంలో ఎక్కువ యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇది కణాలను దెబ్బతినకుండా కాపాడుతుంది.క్యాన్సర్ రాకుండా ఉండాలంటే దానిమ్మపండు తినాలి. దానిమ్మ రసం క్యాన్సర్‌తో బాధపడేవారికి మేలు చేస్తుంది. ప్రోస్టేట్ క్యాన్సర్ కణాలను నిరోధించడానికి దానిమ్మ రసం తీసుకోవాలి. ఇది క్యాన్సర్ ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది. అల్జీమర్స్ వ్యాధి రాకుండా ఉండాలంటే దానిమ్మపండు తినాలి. దీని విత్తనాలు అల్జీమర్స్ వ్యాధి అభివృద్ధిని నిరోధిస్తాయి. ఇంకా జ్ఞాపకశక్తిని బలపరుస్తాయి.దానిమ్మ రసం పేగు మంటను తగ్గించడం ద్వారా జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.. విరేచనాల సమస్య ఉంటే, దానిమ్మ రసం తీసుకోవద్దని నిపుణులు సూచిస్తున్నారు. కీళ్ల నొప్పులు, నొప్పి.. ఇతర రకాల ఆర్థరైటిస్‌లకు దానిమ్మ రసం ప్రయోజనకరంగా ఉంటుంది. దానిమ్మ రసం గుండె జబ్బులకు కూడా మేలు చేస్తుంది. రక్తపోటు రోగులకు కూడా దానిమ్మ రసం ప్రయోజనకరంగా ఉంటుంది. మధుమేహం ఉన్న వారు సైతం దానిమ్మ రసాన్ని తాగొచ్చు.. దానిమ్మ ఇన్సులిన్, రక్తంలో చక్కెరను తగ్గించడంలో సహాయపడుతుంది.

## ఈ ఫుడ్ కాంబినేషన్ల జోలికి పోకండి



కొన్ని కొన్ని ఫుడ్ కాంబినేషన్లు ఎంతో రుచిగా ఉంటాయి. అలాగే ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. హెల్త్‌కి చాలా మేలు చేస్తాయి. కానీ కొన్ని రకాల ఫుడ్ కాంబినేషన్లకు మాత్రం చాలా దూరంగా ఉండాలని ఆయుర్వేదం చెబుతోంది.ఈ ఫుడ్ కాంబినేషన్ల వల్ల మీ ఆరోగ్యంపై సైడ్ ఎఫెక్ట్ ప్రభావం ఎక్కువగా ఉంటుందని, పలు రకాల సమస్యలు రావొచ్చని ఆయుర్వేదం చెబుతుంది. అయితే కొంత మంది తెలియక ఈ ఫుడ్ కాంబినేషన్స్ కలిపి తింటారు. ఆ తర్వాత అనేక సమస్యల్ని ఎదుర్కొనాల్సి వస్తుంది. వీటి వల్ల శరీరంలో జీర్ణ వ్యవస్థలో వ్యర్థాలు, ట్యాక్సిన్స్ పేరుకుపోతాయి. ఈ బ్యాడ్ ఫుడ్ కాంబినేషన్స్ వల్ల మీకు పోషకాహారాలు సరిగా అందవు. పైగా సమస్యలు కూడా తలెత్తుతాయి. కాబట్టి ఇలాంటి ఫుడ్ కాంబినేషన్లకు దూరంగా ఉండటం మంచిది. మరి ఆ బ్యాడ్ ఫుడ్ కాంబినేషన్లు ఏంటో ఇప్పుడు చూద్దాం.

**పండ్లు - పాలు:** ఆయుర్వేదం ప్రకారం పండ్లు, పాలు కలిపి అస్సలు తీసుకోకూడదు. వీటి వల్ల జీర్ణ సమస్యలు తలెత్తవచ్చు. అంతే కాకుండా ఉబ్బరం, గ్యాస్, అజీర్తి వంటి సమస్యలు రావచ్చు. కేవలం మామిడి పండ్లను మాత్రమే పాలతో కలిపి తీసుకోవచ్చు. అది కూడా తీపి మామిడి ఒడ్లను మాత్రమే ఎంచుకోవాలి. ఇతర పండ్లతో పాలను కలిపి తీసుకోకూడదు.పాలకూర - పనీర్: చాలా మందికి పాలక్ పనీర్ అనేది మంచి ఫుడ్ కాంబినేషన్. చపాతీ, రోటీ, అన్నం, పులావ్ వేటిల్లో అయినా ఇది చాలా రుచిగా ఉంటుంది. ఎంతో ఇష్ట పడి మరీ తింటారు. కానీ వీటిని తినడం వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తవచ్చు. ఇవి రెండు కూడా పోషకాహారాలైన పదార్థాలు. కానీ తినకూడదు. పనీర్ లో ఉండే క్యాల్షియంను.. పాలకూరలో ఉండే ఇనుము.. శరీర శోషించుకోకుండా అడ్డు పడుతుంది. హనీ - హాట్ వాటర్: చాలా మంది వెయిట్ లాస్ అయ్యేందుకు వేడి నీళ్లలో తేనె కలుపుకుని తాగుతారు. కానీ ఆయుర్వేదం ప్రకారం మాత్రం ఇలా అస్సలు తీసుకోకూడదు. ఇలా తాగడం వల్ల హెల్ప్ చేసే.. ఎంజైమ్‌లు, యాంటీ ఆక్సిడెంట్లు నాశనం అవుతాయి. హానికర సమ్మేళనాలు ఏర్పడతాయి. వీటి వల్ల సమస్యలు తలెత్తవచ్చు. ఐస్ క్రీమ్ - గులాబ్ జామూన్: పెళ్లిళ్లు, ఫంక్షన్‌లలో ఐస్ క్రీమ్ విత్ గులాబ్ జామూన్ తింటూ ఉంటారు. ఇది సూపర్ కాంబినేషన్. కానీ ఇలా తినడం అస్సలు మంచిది కాదని ఆయుర్వేదం చెబుతుంది. వీటిని తినడం వల్ల జీర్ణ సంబంధిత సమస్యలు వస్తాయి. అదే విధంగా పాలు-చేపలు, ఖర్జూరం-పాలు కాంబినేషన్లు కూడా తీసుకోకూడదు.

## వీటిని డైట్‌లో చేర్చుకుంటే.. ఖచ్చితంగా బరువు తగ్గుతారు..



భారతీయ వంటకాల్లో ఉపయోగించే మసాలాలు చాలా ఫేమస్. వీటిని కేవలం వంటలకు మాత్రమే కాకుండా.. ఇతర ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయి. పూర్వం మందులు సరిగ్గా లేనప్పుడు.. వీటినే చికిత్సకు ఉపయోగించేవారు. ఈ మసాలాల్లో లవంగాలు కూడా ఒకటి. లవంగాలను పలు రకాల ఆహార పదార్థాల్లో ఉపయోగిస్తూ ఉంటారు. లవంగాల్లో ఎన్నో ఆరోగ్య కరమైన పోషకాలు ఉన్నాయి. వీటితో అనేక వ్యాధులను నయం చేసుకోవచ్చు. లవంగాల్లో పలు రకాల యాంటీ ఆక్సిడెంట్లు కూడా లభ్యమవుతాయి.లవంగాలు తీసుకోవడం వల్ల శరీరంలో రోగ నిరోధక శక్తి అనేది పెరుగుతుంది. దీని వల్ల పలు రకాల సీజనల్ వ్యాధులతో పోరాడే శక్తి లభిస్తుంది. లవంగాలతో నోటి ఆరోగ్యాన్ని కూడా మెరుగు పరచుకోవచ్చు. దంతాలు, చిగుళ్ల సమస్యలు, నోటి దుర్వాసన తగ్గించుకోవచ్చు. లవంగాల్లో ఉండే యాంటీ బ్యాక్టీరియల్ గుణాలతో... శరీరంలోని ఫ్రీ రాడికల్స్ సమస్యను తగ్గించుకోవచ్చు. వీటితో క్యాన్సర్, గుండె జబ్బులు, డయాబెటీస్ వంటి వాటిని కంట్రోల్ చేయవచ్చు. లవంగాలతో ముఖ్యంగా బరువు కూడా తగ్గొచ్చు. వెయిట్ లాస్ అయ్యేందుకు చాలా రకాలుగా లవంగాలను యూజ్ చేయవచ్చు. రాత్రి పడుకునే ముందు గ్లాస్ నీటిలో రెండే లేదా మూడు లవంగాలను వేసి.. ఉదయం తాగాలి. అదే విధంగా లవంగాలను పొడిలా చేసుకుని.. గోరు వెచ్చని నీటిలో కలిపి అయినా తీసుకోవచ్చు. లవంగాలతో టీ కూడా తయారు చేసుకుని తాగవచ్చు. ఇలా ఎలా తీసుకున్నా వెయిట్ లాస్ అవుతారు.

## రోజూ ఈ జ్యూస్ తాగితే ఇన్ని లాభాలా?



జీర్ణ సమస్యలతో బాధపడేవారికి పైనాపిల్ జ్యూస్ చాలా మేలు చేస్తుంది. మీరు అతిసారం, కడుపు నొప్పి, మలబద్ధకం లేదా ఉబ్బరంతో బాధపడుతుంటే, పైనాపిల్ రసం మీకు సరైనది.ఇది జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఈ పండులో లభించే కాల్షియం, మెగ్నీషియం, ఇతర పోషకాలు పైనాపిల్స్‌లో తగినంత పరిమాణంలో కనిపిస్తాయి. ఇది ఎముకలు, దంతాలను బలపరుస్తుంది.పైనాపిల్ రసంలో పోషకాలు సమృద్ధిగా లభిస్తాయి. ముఖ్యంగా మాంగనీస్, కాపర్, విటమిన్ బి6, విటమిన్ సి పుష్కలంగా ఉంటాయి. ఈ పోషకాలన్నీ ఎముకల ఆరోగ్యం, రోగనిరోధక శక్తి, గాయం నయంకావటం, శక్తి ఉత్పత్తి చేయటానికి, కణజాల సంశ్లేషణలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి.ఇందులో ఐరన్, కాల్షియం, ఫాస్పరస్, జింక్, కోలిన్, విటమిన్లు కె, బి కూడా ఉంటాయి.పైనాపిల్ యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి అద్భుతమైన మూలం. ఇది గుండె ఆరోగ్యాన్ని ప్రోత్సహించడంలో సహాయపడుతుంది. పైనాపిల్ జ్యూస్ తాగడం వల్ల గుండె సంబంధిత వ్యాధులు రాకుండా ఉంటాయి. పైనాపిల్ రసంలో విటమిన్ ఎ లభిస్తుంది. ఇది కంటి చూపును మెరుగుపరచడంలో సహాయపడుతుంది. పిల్లలకు పైనాపిల్ జ్యూస్ ఇవ్వడం వల్ల కంటి చూపు మెరుగుపడుతుంది. అనేక రకాల క్యాన్సర్‌తో పోరాడవచ్చు.. బ్రోమెలైన్ జీర్ణక్రియ, గుండె ఆరోగ్యంతో పాటు అనేక రకాల క్యాన్సర్‌ల నుండి మిమ్మల్ని కాపాడుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. ఆస్తమా లక్షణాలను కూడా తగ్గించవచ్చు. పైనాపిల్ రసం ఉబ్బసంతో ఇబ్బంది పడేవారికి కూడా మేలు చేస్తుంది. పైనాపిల్ జ్యూస్‌లో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఇది మీ శరీరాన్ని డ్యామేజ్ నుండి, ఇతర వ్యాధుల నుండి కాపాడుతుంది. ఇందులో బ్రోమెలైన్ అనే ఎంజైమ్‌ల సమూహం కూడా ఉంటుంది. ఇది వాపును తగ్గిస్తుంది, జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది.

## ఈ లక్షణాలు మధుమేహానికి సంకేతాలు!



డయాబెటిక్ బాధితుల్లో రాత్రి నిద్రలో తరచుగా మేలకువ రావటం, లేదంటే పూర్తిగా నిద్రలేకపోవడం వంటి నిద్ర సమస్యలు ఉండవచ్చు. తరచూ మూత్రం రావడం. దాహం ఎక్కువగా వేస్తుంది. గొంతు ఎండిపోతున్నట్లు ఉంటుంది. అకారణంగా బరువు తగ్గడం, బాగా నీరసం. చూపు మందగిస్తుంది. తరచూ పంటి చిగుళ్లలో ఇన్ఫెక్షన్లు వస్తాయి. రాత్రుళ్లు నిద్రలో దాహం వేయటం, పదే పదే లేవడం వంటి సమస్యను ఎదుర్కొంటున్నట్లయితే, ఇది కూడా మధుమేహానికి సంకేతం. శరీరంపై గాయాలు త్వరగా మానవు. అతిగా ఆకలి వేస్తుంది. కాళ్లలో స్పర్శ తగ్గుతుంది. కొంతమందికి కాళ్లు తిమ్మిర్లు ఎక్కుతాయి. రక్తంలో చక్కెరల స్థాయిలు నిర్ధారిత మోతాదుకు మించి పెరిగితే మధుమేహం ఉన్నట్లే. కొందరిలో తరచూ ఆయాసం, వాంతులు, విరేచనాలు, చర్మం, మర్మాయవయాల వద్ద ఇన్ఫెక్షన్లు కనిపించవచ్చు. వృషణాలలో దురద. అంగంలో మంటగా ఉండటం. శృంగార కోరికలు సన్నగిల్లడం. చర్మం ముడత పడటం. కొంతమందిలో ఫ్యాన్ ఫుల్ స్పీడ్‌తో తిరుగుతున్నప్పటికీ ఒంటిపై చెమటలు పడుతుంటాయి. ఇలాంటి సందర్భాల్లో కూడా ఒకసారి మీ గ్లూకోజ్ స్థాయిని చెక్ చేసుకోండి. ఇది కూడా మధుమేహానికి సంకేతం కావొచ్చు. టైప్-2 డయాబెటిస్ తొలిదశలో గుర్తించడం కష్టం. రక్త నాళాలు, మూత్రపిండాలు, గుండె సమస్యలు వచ్చిన తర్వాతే ఎక్కువ మంది గుర్తిస్తారు. ఇకపోతే, డయాబెటిక్ బాధితులు తీసుకోవాల్సిన ముఖ్యమైన జాగ్రత్తలు శారీరక శ్రమ అవసరం. అంటే వ్యాయామం, నడక, ఇతరత్రా పనులు చేయాలి. రోజుకు కనీసం 30 నిమిషాలు వ్యాయామం చేయాలి. ఆఫీసుల్లో ఎక్కువ సేపు కుర్చొని పనిచేయాల్సిన వచ్చినప్పుడు.. మధ్య మధ్యలో లేచి చిన్న చిన్న వ్యాయమాలు చేయండి. జంక్ ఫుడ్, ఫాస్ట్ ఫుడ్, వేపుళ్లు తదితర వంటకాలకు దూరంగా ఉండండి. మధుమేహం ఉన్నవారు వైద్యులు ఇచ్చే మందులను క్రమం తప్పకుండా వాడాలి.

http://vaasthavanestham.com
వాస్తవ నేస్తం
తెలుగు దిన పత్రిక
ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...



# స్థానిక వార్తలు

## అమ్మకాల్లో దూసుకుపోతున్న క్రెటా..



నేటి కాలంలో చాలా మంది ఎస్ యూవీ కార్లను కోరుకుంటున్నారు. అయితే ఇది సాధ్యం కాని తరుణంలో కాంపాక్ట్ ఎస్ యూవీని కొనుగోలు చేస్తున్నారు. దీంతో కొన్ని కంపెనీలు ప్రత్యేకంగా కాంపాక్ట్ ఎస్ యూవీని మార్కెట్లోకి తీసుకొస్తున్నాయి. ఈ నేపథ్యంలో హ్యుందాయ్ కంపెనీ నుంచి రిలీజ్ అయినా బెస్ట్ కాంపాక్ట్ ఎస్ యూవీగా పేరు తెచ్చుకుంది. ఈ కారు ఫీచర్స్ ఆకట్టుకోవడంతో ఎక్కువగా అమ్మకాలు జరుపుకుంటోంది. మారుతి నుంచి రిలీజ్ అయిన గ్రాండ్ విటారాకు గట్టి పోటీనిస్తున్న ఈ కారు ప్రత్యేకతలు ఏంటో తెలుసుకుందాం..భారత మార్కెట్లో హ్యుందాయ్ కంపెనీ దూసుకెళ్తోంది. ఈ కంపెనీ నుంచి రిలీజ్ అయిన చాలా కార్లు ఇప్పటికే ఆకట్టుకున్నాయి. తాజాగా కాంపాక్ట్ ఎస్ యూవీ కారు విపరీతంగా ఆకట్టుకుంటోంది. హ్యుందాయ్ క్రెటా 1.5 లీటర్ పెట్రోల్ ఇంజిన్ ను కలిగి ఉంది. ఇది 113 బీహెచ్ పీ పవర్ తో పాటు 114 ఎన్ ఎం టార్క్ ను ఉత్పత్తి చేస్తుంది. ఇందులో మరో ఇంజిన్ 1.5 లీటర్ టర్బో ఇంజిన్ తో పాటు 158 బీహెచ్ పీ పవర్ 253 ఎన్ ఎం టార్క్ ని ఉత్పత్తి చేస్తుంది. హ్యుందాయ్ క్రెటా 6 స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్ మిసన్ తో పాటు టర్బో ఇంజిన్ 7 స్పీడ్ ఆటోమేటిక్ ట్రాన్స్ మిషన్ తో పనిచ్చేంది. అయితే పట్టణాలు, నగరాల్లో ని వారుక్రెటా కొనుగోలు చేయాలనుకుంటే నేచురల్ ఆస్పిరేటేడ్ పెట్రోల్ ఇంజిన్ ను కలిగిన కారును కొనుగోలుచేయొచ్చు. అయితే హైవేలపై వెళ్లే వారు టర్బో ఇంజిన్ ను కొనుగోలు చేయొచ్చు. అలాగే ఇందులో ఎన్ లైన్ వంటి ప్రత్యేకమైన లైన ప్ వంటి ఫీచర్లు ఉన్నాయి. ఇదే కాకుండా లో బడ్జెట్ లో కారు కొనాలనుకునేవారు క్రెటా డ్రైవింగ్ మంచి అనుభవం పొందుతుంది. అలాగే ఇందులో సేఫ్టీ ఫీచర్లు ఎక్కువగా ఉన్నాయి. ఇందులో 360 డిగ్రీ కెమెరా, అడాస్ లెవల్ 2 వంటి ఫీచర్లు అమర్చారు.


## అదరగొట్టిన హెచ్ఎఎల్ క్యూ4 లాభాల్లో 52% వృద్ధి




ప్రభుత్వ రంగంలోని హిందుస్థాన్ ఎరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఎఎల్) ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. గడిచిన ఆర్థిక సంవత్సరం (2023-24) మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4)లో 52 శాతం వృద్ధితో రూ.4,309 కోట్ల నికర లాభాలు సాధించింది. ఇంతక్రితం ఏడాది ఇదే క్యూ4లో రూ.2,831 కోట్ల లాభాలు నమోదు చేసింది. రక్షణ రంగ, విమానయాన సేవల ఈ సంస్థ రెవెన్యూ రూ.12,495 కోట్లుగా ఉండగా.. గడిచిన మార్చి త్రైమాసికంలో 18 శాతం వృద్ధితో రూ.14,769 కోట్లకు చేరింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ స్థూల రెవెన్యూ 30,381 కోట్లుగా.. నికర లాభాలు రూ.7,621 కోట్లుగా నమోదయ్యాయి. ఇంతక్రితం 2022-23లో రూ.26,927 కోట్ల రెవెన్యూతో రూ.5,828 కోట్ల లాభాలను ప్రకటించింది. గురువారం బిఎస్ఇలో హెచ్ఎఎల్ షేర్ ఏకంగా 10.03 శాతం పెరిగి రూ.4,603.40కు చేరింది. హెచ్ఎఎల్‌కు ఇండియన్ ఆర్మీ, నేవి, ఎయిర్ ఫోర్స్ సహా ఎయిర్‌బస్, బోయింగ్ కంపెనీలు ప్రధాన క్లయింట్లుగా ఉన్నాయి. గడిచిన త్రైమాసికంలో 135 శాతం వృద్ధితో రూ.17,600 కోట్ల ఆర్డర్లను సాధించింది.

# స్టాక్ మార్కెట్ బ్రోకర్ల కంటే ప్రభుత్వం ఎక్కువ సంపాదిస్తోంది

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఇటీవల ముంబైలో బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బిఎస్ఇ) నిర్వహించిన 'వికాసిత్ భారత్ 2047-విజన్ ఫర్ ఇండియన్ ఫైనాన్షియల్ మార్కెట్స్' కార్యక్రమంలో పాల్గొన్నారు.భారత ఆర్థిక మార్కెట్లకు గణనీయమైన సహకారం అందించినందుకు బిఎస్ఇలో ప్రశంసిస్తూ సీతారామన్ తన ముఖ్య ప్రసంగంలో.. ప్రపంచ అనిశ్చితుల మధ్య అంచనాలను అధిగమించి, వారి అద్భుతమైన పనితీరును గుర్తించారు. ముంబైకి చెందిన స్టాక్ బ్రోకర్లతో సహా చాలా మంది హాజరైన ఈ కార్యక్రమంలో ఆమె ప్రేక్షకుల నుండి ప్రశ్నలను కూడా తీసుకుంది. సెషన్ మధ్య, స్టాక్ మార్కెట్ బ్రోకర్లలో ఒకరు ఎఫ్ఎం నిర్మలా సీతారామన్ను అడిగిన ప్రశ్న ఇంటర్నెట్లో వైరల్ అయ్యింది. స్టాక్ బ్రోకర్ బ్రోకర్లపై ప్రభుత్వం విధించిన పన్నుల సంఖ్యపై ఆర్థిక మంత్రిని అడిగారు. భారత ప్రభుత్వం స్టాక్ బ్రోకర్లపై విధించిన అధిక పన్నులపై ఆయన అడిగిన ప్రశ్న ఈ కార్యక్రమానికి హాజరైన ప్రేక్షకులతో బాగా ప్రతిధ్వనించింది. బ్రోకర్ ఆర్థిక మంత్రిని అడిగిన ప్రశ్నలో., 'మేము రిటైల్ పెట్టుబడిదారుల కోసం వ్యాపారం చేస్తున్నప్పుడు, మేము వస్తువులు, సేవల పన్ను (జిఎస్టి), సెంట్రల్ గూడ్స్ అండ్



సర్వీసెస్ టాక్స్ (సిజిఎస్టి), సెక్యూరిటీస్ లావాదేవీ పన్ను (ఎస్టిటి), ఇంటిగ్రేటెడ్ గూడ్స్ అండ్ సర్వీసెస్ టాక్స్ (ఐజిఎస్టి) స్టాంప్ డ్యూటీ, లాంగ్-టర్మ్ క్యాపిటల్ గెయిన్స్ (ఎల్టిసిజి) పన్నుతో సహా అనేక పన్నులను కడుతున్నాము. కాబట్టి, నేడు భారత ప్రభుత్వం బ్రోకర్ కంటే ఎక్కువ సంపాదిస్తోంది 'అని అన్నారు. 'నేను ప్రతిదీ పెట్టుబడి పెడుతున్నాను, చాలా రిస్క్ తీసుకుంటున్నాను. భారత ప్రభుత్వం నా లాభాలన్నింటినీ తీసుకుంటోంది. నేను నా ఫైనాన్స్, రిస్క్, సిబ్బంది ఇలా ప్రతిదానితో పనిచేసే భాగస్వామిని అని ఆయన అన్నారు. అలాగే ఆర్థిక మంత్రి సీతారామన్ కు అడిగిన ఈ రెండవ ప్రశ్నలో.. బ్రోకర్ ముంబైలో ఆస్తి కొనుగోలు చేసేటప్పుడు ఒక సామాన్యుడి కష్టాలను లేవనెత్తారు. ప్రభుత్వం ఇల్లు కొనుగోలు నుండి నగదు భాగాన్ని తొలగించింది. ప్రస్తుత కాలంలో, ముంబైలో ఇల్లు కొనడం ఒక పీడకల. ఎందుకంటే నేను పన్ను చెల్లిస్తున్నాను, నా దగ్గర తెల్ల డబ్బు ఉంది. ఇప్పుడు మనం ప్రతిదీ చెక్కుగా చెల్లించాలి. కాబట్టి భారత ప్రభుత్వానికి పన్నులు చెల్లించిన తర్వాత నా బ్యాంక్ బ్యాలెన్స్ అంతా మిగిలి ఉంది. ఇప్పుడు మళ్ళీ నేను ఇల్లు కొనబోతున్నప్పుడు నేను స్టాంప్ డ్యూటీ, జీఎస్టీ చెల్లించాలి. ఇది సుమారు 11 శాతం. ఇంతలో, బిఎస్ఇ, ఎన్ఎస్ఇ రెండూ వ్యవస్థాగత నష్టాలను తగ్గించాలని.. అలాగే మార్కెట్ స్థిరత్వాన్ని కొనసాగించాలని నొక్కిచెప్పారు. కఠినమైన సమ్మతి, బలమైన నియంత్రణ ప్రమాణాల ద్వారా పెట్టుబడి దారుల విశ్వాసాన్ని పెంపొందించడంలో సహాయపడటానికి సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియాతో సన్నిహితంగా సహకరించాలని ఆయన అభ్యర్థించారు.

# లంకాపేతో ఫోన్‌పే ఒప్పందం

పొరుగు దేశమైన శ్రీలంకలో యూపీఐ పేమెంట్లను ప్రోత్సహించడం కోసం లంకాపేకు తమ సహకారాన్ని అందిస్తున్నట్లు ఫోన్‌పే ప్రకటించింది. లంకా క్యూఆర్ మర్చంట్ పాయింట్లు అన్నింటిలోనూ ఇకపై యూపీఐ పేమెంట్లను అంగీకారం లభిస్తుందని కొలంబోలో జరిగిన కార్యక్రమంలో తెలిపింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీలంకలోని భారత హైకమిషనర్ సంతోష్ ఝా మాట్లాడుతూ... భారత్, శ్రీలంకల మధ్య సంబంధాన్ని మెరుగు పర్చడంలో ఈ ఫిన్‌టెక్ అనుసంధానం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ఈసమావేశంలో శ్రీలంక సెంట్రల్ బ్యాంక్ గవర్నర్ డాక్టర్ నందలాల్ వీరసింఘే ప్రసంగిస్తూ.. ఈ పరస్పర సహకార సామర్థ్యం వల్ల కొత్త అవకాశాలు అందరికీ అందుబాటులో వస్తాయని, దీని వల్ల పోటీతత్వం పెరిగి శ్రీలంక వ్యాపారులకు ప్రయోజనాలు కలుగుతాయని వివరించారు. లంకాపే సీఈఓ ఛన్నా డి సిల్వా మాట్లాడుతూ.. శ్రీలంకలో డిజిటల్ పేమెంట్ల భవిష్యత్తు, శ్రీలంకలో వ్యాపారాలకు అవకాశాలు అనే అంశంపై ఆలోచింపజేసే ప్యానెల్ చర్చను నిర్వహించారు. దీనిలో భాగంగా స్థానిక వ్యాపారాలకు ఉన్న అవకాశాలు, అలాగే అభివృద్ధి మార్గాలపై చర్చించారు. ఈ సెషన్‌లో నేషనల్ సేవింగ్స్ బ్యాంక్ జీఎం, సీఈఓ శశి కందాంబి, హాటన్ నేషనల్ బ్యాంక్ పీఎల్సీ,



సీఓఓ, సంజయ్ విజేమన్నె, ఎల్ఓఎల్సీ ఫైనాన్స్ పీఎల్సీ ఛైర్మన్ కాన్రాడ్ డియాస్, డైలాగ్ ఫైనాన్స్ పీఎల్సీ చైర్‌పర్సన్ రేణుకా ఫెర్నాండో పాల్గొన్నారు. డిజిటల్ పేమెంట్ టెక్నాలజీని వ్యాపార సంస్థలు ఎలా ఉపయోగించాలి, అభివృద్ధి చెందుతున్న ఆర్థిక రంగంలో పోటీని తట్టుకుని విస్తృత మార్కెట్‌లోకి ఎలా ప్రవేశించాలి వంటి అంశాలను చర్చించారు.

# టీమ్ ఇండియాకు గుడ్ న్యూస్

ఐపీఎల్ 2024 ముగియబోతోంది. ఈ నెల 27వ తేదీన ఫైనల్. దీని తరువాత టీ20 వరల్డ్ కప్ 2024 టోర్నమెంట్ మొదలు కానుంది. సుమారు నెల రోజుల పాటు ఉర్రూతలూగించనుంది. దీనికి సంబంధించిన ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి.జూన్ 2వ తేదీన టీ20 వరల్డ్ కప్ 2024 టోర్నమెంట్ ఆరంభం కానున్న విషయం తెలిసిందే. 29వ తేదీ వరకు కొనసాగుతుంది. వెస్టిండీస్, అమెరికా.. సంయుక్తంగా ఈ మెగా ఈవెంట్‌ను నిర్వహిస్తోన్నాయి. ఈ రెండు దేశాలు కలిపి మొత్తంగా ఏడు స్టేడియాల్లో మ్యాచ్‌లు షెడ్యూల్ కానున్నాయి. తొలి సగం మ్యాచ్‌లు వెస్టిండీస్‌లోని ఆంటిగ్వా అండ్ బార్బుడా, బార్బడోస్, గయానా, సెయింట్ లూసియా, సెయింట్ విన్సెంట్, గ్రెనడైన్స్, ట్రినిడాడ్ అండ్ టొబాగోల్లో మ్యాచ్‌లు జరుగనున్నాయి. మిగిలిన సగం మ్యాచ్‌లు- అమెరికాలోని డల్లాస్, ఫ్లోరిడా, న్యూయార్క్ స్టేడియాల్లో నిర్వహించనుంది ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్. ట్రినిడాడ్, గయానాల్లో రెండు సెమీ ఫైనల్స్, బార్బడోస్‌లో ఫైనల్ మ్యాచ్ జరుగనుంది.ఈ మెగా టోర్నమెంట్‌లో భారత్- పాకిస్తాన్ తలపడనున్నాయి. జూన్ 9వ తేదీన ఈ దాయాదుల మధ్య పోరు ఉంటుంది. న్యూయార్క్.. దీనికి ఆతిథ్యాన్ని ఇవ్వబోతోంది. న్యూయార్క్‌లోని నస్సౌ కౌంటీ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో అక్కడి కాలమానం ప్రకారం రాత్రి 8 గంటలకు మ్యాచ్ మొదలవుతుంది. మన్‌హట్టన్ నుంచి సుమారు 45 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది నస్సౌ కౌంటీ స్టేడియం. యునైటెడ్ స్టేట్స్ క్రికెట్, ఐసీసీ సంయుక్తంగా దీన్ని నిర్మించాయి. ఆరు నెలల కాలంలో ఈ స్టేడియం నిర్మాణం మొత్తం పూర్తయింది.



ఒకేసారి 34,000 వేలమంది మ్యాచ్ చూసేలా దీన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. జమైకన్ స్ప్రింటర్ ఉసేన్ బోల్ట్ బుధవారం ఈ స్టేడియాన్ని ప్రారంభించారు. పిచ్‌ను సెంటర్ పాయింట్‌గా తీసుకుంటే.. తూర్పు-పశ్చిమం ఎండ్‌లో 75 గజాలు, ఉత్తరం- దక్షిణ వైపున 67 గజాల విస్తీర్ణంలో ఫీల్డ్ అందుబాటులో ఉంటుంది. ముంబైలోని వాంఖెడే స్టేడియం సైజ్‌లో దీన్ని నిర్మించినట్లు ఐసీసీ ఈవెంట్స్ హెడ్ క్రిస్ టెట్లె తెలిపారు. మొత్తంగా టీ20 వరల్డ్ కప్‌లో ఎనిమిది మ్యాచ్‌లు ఇదే స్టేడియంలో జరుగుతాయి. ఈ స్టేడియంలో జరిగే తొలి మ్యాచ్.. జూన్ 3వ తేదీన షెడ్యూల్ అయింది. లీగ్స్ దశ గ్రూప్ డీలో భాగంగా శ్రీలంక- దక్షిణాఫ్రికా జట్లు తలపడనున్నాయి. పాకిస్తాన్‌తో కలుపుకొని టీమిండియా మొత్తం మూడు మ్యాచ్‌లు ఆడేది ఇక్కడే.

## ఫుట్‌బాల్ ఆటకు ఛెత్రీ గుడ్‌బై

భారత దిగ్గజ ఫుట్‌బాల్ ఆటగాడు, కెప్టెన్ సునీల్ ఛెత్రి(39) అంతర్జాతీయ ఫుట్‌బాల్ పోటీలకు గుడ్‌బై చెప్పాడు. స్ట్రయికర్‌గా 19ఏళ్లపాటు భారత ఫుట్‌బాల్ జట్టుకు ఆడిన ఛెత్రీ ట్విటర్(ఎక్స్)లో గురువారం పోస్ట్ చేసిన ఓ వీడియో ఈ విషయాన్ని వెల్లడించాడు. జూన్ 6న కోల్‌కతా వేదికగా కువైట్‌తో జరిగే ఫిఫా వరల్డ్ కప్ అర్హత మ్యాచ్ చివరిదంటూ ఆ వీడియోలో తెలిపాడు. ఛెత్రి పోస్టు చేసిన వీడియో 9.51 నిమిషాల నిడివి కలిగి ఉంది. ఆ వీడియోకు ఛెత్రి 'ఐ ఉడ్ లైక్ టు సే సమ్‌థింగ్' అనే క్యాప్షన్‌ను జోడించాడు. భారత్ తరఫున 150అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడిన ఛెత్రీ.. 94 గోల్స్ కొట్టాడు. 2005, జూన్ 12న పాకిస్తాన్‌తో మ్యాచ్‌తో అంతర్జాతీయ ఫుట్‌బాల్ పోటీల్లో అరంగేట్రం చేసిన ఛెత్రీ%ా% తొలి గోల్‌ను ఆ జట్టుపైనే కొట్టాడు. అర్జెంటీనా స్టార్ లియోనెల్ మెస్సీ(180మ్యాచుల్లో 106గోల్స్), పోర్చుగల్ స్టార్ క్రిస్టియానో రొనాల్డో(205మ్యాచుల్లో 128 గోల్స్) తర్వాత అత్యధిక అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడిన



మూడో ప్లేయర్ ఛెత్రీ మాత్రమే. ఛెత్రీ సారథ్యంలో భారత్ 2008లో ఎఫ్‌సి ఛాలెంజర్స్ కప్, 2011, 2015లో సాఫ్ ఛాంపియన్‌షిప్, 2007, 2009, 2012లో నెహ్రూ కప్‌లను చేజిక్కించుకుంది. అలాగే ఇంర్నేషనల్ కప్‌ను భారతజట్టు 2017, 2018లో చేజిక్కించుకోవడంలో ఛెత్రీ కీలకపాత్ర పోషించాడు. ఆరుసార్లు ఎఐఎఫ్ఎఫ్ ప్లేయర్ ఆఫ్ ఇయర్ అవార్డును సొంతం చేసుకున్నాడు. ఇక ఛెత్రీకి భారత ప్రభుత్వం 2011లో అర్జున, 2019లో పద్మశ్రీ అవార్డులతో సత్కరించింది.

# స్పోర్ట్స్

## ఐపీఎల్ నుండి ఢిల్లీ ఔట్?



2024 ఐపీఎల్ సీజన్లో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు పై అభిమానులు అందరూ కూడా భారీగానే ఆశలు పెట్టుకున్నారు. ఎందుకంటే దాదాపు ఏడాదిన్నర పాటు అటు రోడ్డు ప్రమాదం బారిన పడి గాయాలతో సతమతమై క్రికెట్ కి దూరమైన ఢిల్లీ జట్టు కెప్టెన్ రిషబ్ పంత్..ఇక చాలా గ్యాప్ తర్వాత మళ్ళీ ప్రొఫెషనల్ క్రికెట్ లోకి అడుగు పెట్టాడు. ఢిల్లీ జట్టు కెప్టెన్గా బాధ్యతలు చేపట్టి ఎంతో సమర్థవంతంగా ముందుకు నడిపించాడు అని చెప్పాలి.అయితే కేవలం కెప్టెన్ గా మాత్రమే కాకుండా వ్యక్తిగత ప్రదర్శన విషయంలో కూడా రిషబ్ పంత్ అదరగొట్టాడు. అయితే ఢిల్లీ జట్టు దూకుడు చూస్తే ఈసారి తప్పకుండా ప్లే ఆఫ్ లో అడుగుపెడుతుందని టైటిల్ రేసులో మిగతా టీమ్స్ తో పోల్చి చూస్తే ముందు ఉంటుంది అని అభిమానులు అందరూ కూడా భారీగానే ఆశలు పెట్టుకున్నారు. కానీ ఊహించని ఢిల్లీ జట్టు చివరికి కష్టకాలంలో పడింది. కనీసం ప్లే ఆఫ్ లో అయిన అడుగు పెడుతుందా లేదా అనే విషయంపై అనుమానాలు నెలకొన్నాయి. అయితే ఇటీవలే ఇక రిషబ్ పంత్ లి ఒక బిగ్ షాక్ తగిలింది. ఎందుకంటే ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు ఐపిఎల్ నుండి నిష్క్రమించింది. ఇటీవల గుజరాత్ టైటాన్స్ సన్రైజర్స్ హైదరాబాద్ జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. అయితే వర్షం కారణంగా ఈ మ్యాచ్ రద్దు కావడంతో ఇరు జట్లకు చెరో పాయింట్ వచ్చింది. ఇక ఈ ఒక్క పాయింట్ తో అటు సన్రైజర్స్ హైదరాబాద్ జట్టు ప్లే ఆఫ్ కి క్వాలిఫై అయింది. పాయింట్ల పట్టికలో మూడో స్థానాన్ని దక్కించుకుంది. ఇలా సన్రైజర్స్ ప్లే ఆప్స్ కి అర్హత సాధించడంతో ఢిల్లీ టోర్నీ నుంచి నిష్క్రమించింది. ప్రస్తుతం ఆ జట్టు 14 పాయింట్లతో 5 స్థానంలో ఉంది. టాప్ 5 లో ఉన్న కేకేఆర్ రాజస్థాన్ సన్రైజర్స్ చెన్నై 14 పైగానే పాయింట్లు ఉన్నాయి. అలాగే ఈ జట్లకు తలో మ్యాచ్ మిగిలి ఉంది. దీంతో ఢిల్లీ నాకౌట్ నుండి నుంచి తప్పుకుంది. కాగా ఇక ఈనెల 18వ తేదీన జరగబోయే మ్యాచ్లో సీఎస్కే పై ఆర్సీబీ 18 పరుగులు తేడాతో గెలిస్తే లేదంటే 200 పరుగుల లక్ష్యాన్ని 18.1 ఓవర్లలో చేదిస్తేనే ఇక సిఎస్కే ను వెనక్కి నెట్టి ఆర్సిబి ప్లే ఆఫ్ లో అడుగుపెడుతుంది అని చెప్పాలి.

# సూర్య సినిమాలో బుట్టబొమ్మ!



టాలీవుడ్ బుట్టబొమ్మగా తెలుగు ఆడియన్స్ లో మంచి గుర్తింపు సంపాదించుకున్న పూజా హెగ్డే.. ఆ మధ్య బాలీవుడ్ ఆఫర్స్ కోసం టాలీవుడ్ ని వదిలి వెళ్లిపోయింది.హిందీ సినిమాలకు డేట్స్ ఇవ్వడం కోసం.. మహేష్ బాబుతో చేస్తున్న 'గుంటూరు కారం' సినిమాని కూడా వదిలేసారు. అయితే బాలీవుడ్ వెళ్లిన తర్వాత అక్కడ అవకాశాలు రావడం లేదు. ప్రస్తుతం పూజా బాలీవుడ్ లో షాహిద్ కపూర్ తో 'దేవా' అనే సినిమా మాత్రమే చేస్తున్నారు.ఇక అక్కడ సరిగ్గా అవకాశాలు అందకపోవడంతో.. పూజా మళ్ళీ టాలీవుడ్ వైపు చూస్తుందట. ఈక్రమంలోనే సౌత్ లో పలు సినిమాల్లో నటించే అవకాశం అందుకున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. తాజాగా ఈ బుట్టబొమ్మ తమిళ్ హీరో సూర్య సరసన నటించే ఆఫర్ అందుకున్నట్లు సమాచారం. కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వంలో సూర్య తన 44వ సినిమా చేయబోతున్నారు. ఈ సినిమాలో హీరోయిన్ పాత్ర కోసం పూజాని ఎంపిక చేసుకున్నారట చిత్ర యూనిట్. జూన్ నుంచి ఈ మూవీ షూటింగ్ మొదలు కానుంది. కాగా ఈ మూవీతో పాటు టాలీవుడ్ లో కూడా మరో రెండు సినిమాలకు పూజా ఎంపిక అయ్యినట్లు వార్తలు వస్తున్నాయి. నందిని రెడ్డి దర్శకత్వంలో సిద్ధూ జొన్నలగడ హీరోగా ఓ సినిమా చేయబోతున్న సంగతి తెలిసిందే. ఆ సినిమాలో హీరోయిన్ గా సమంతని తీసుకోవాలని అనుకున్నారట. కానీ సామ్ రీ ఎంట్రీకి ఇంకా సమయం పడుతుందట. దీంతో ఆ ఆఫర్ పూజా వద్దకి వెళ్లిందట.

# కార్తీక్ సుబ్బరాజు సూపర్ ప్లానింగ్!




కోలీవుడ్ స్టార్ హీరో సూర్య వరుస క్రేజీ ప్రాజెక్టులు చేస్తున్నాడు. ప్రస్తుతం శివ డైరెక్షన్ లో కంగువ చేస్తున్న సూర్య ఆ సినిమాతో పాటు మరో రెండు భారీ సినిమాలను లైన్ చేస్తున్నాడు.అందులో కర్ణ సినిమా కూడా ఉంది. ఇక మరోపక్క కార్తీక్ సుబ్బరాజుతో కూడా మరో ఇంట్రెస్టింగ్ మూవీ చేస్తున్నట్టు తెలుస్తుంది. కోలీవుడ్ లో టాలెంటెడ్ డైరెక్టర్ గా క్రేజ్ తెచ్చుకున్న కార్తీక్ సుబ్బరాజు సూర్యతో ఒక డిఫరెంట్ మూవీ ప్లాన్ చేస్తున్నాడని తెలుస్తుంది.త్వరలో సెట్స్ మీదకు వెళ్లనున్న ఈ సినిమాకు మ్యూజిక్ డైరెక్టర్ గా సంతోష్ నారాయణన్ ని లాక్ చేశారు. తమిళంలో సంతోష్ నారాయణన్ కంపోజింగ్ లో ఇప్పటికే చాలా సినిమాలు వచ్చాయి. తెలుగులో కూడా దసరా లాంటి సూపర్ హిట్ సినిమాలకు మ్యూజిక్ అందించాడు సంతోష్. సూర్య, కార్తీక్ సుబ్బరాజు సినిమాకు సంతోష్ నారాయణన్ మ్యూజిక్ కూడా మరో హైలెట్ గా నిలుస్తుందని అంటున్నారు. సినిమా సినిమాకు డిఫరెంట్ సబ్జెక్ట్ ఎంచుకుంటూ ప్రేక్షకులను మెప్పిస్తూ వస్తున్న సూర్య రాబోతున్న సినిమాలతో ఫ్యాన్స్ అందరిని అలరించాలని చూస్తున్నాడు. కంగువ సినిమా పాన్ ఇండియా రిలీజ్ అవుతుండగా సినిమాను నేషనల్ లెవెల్ లో ఆడియన్స్ అంతా సూపర్ అనేలా తెరకెక్కిస్తున్నారని తెలుస్తుంది. సూర్య సినిమాల ప్లానింగ్ చూస్తే ఫ్యాన్స్ అండ్ ఆడియన్స్ కు అదిరిపోయే ట్రీట్ అందించడం పక్కా అని తెలుస్తుంది.

# బాలీవుడ్ నటుడితో మృణాల్ ఠాకుర్ ప్రేమాయణం?



టాలీవుడ్‌తో పాటు బాలీవుడ్‌లో ప్రస్తుతం బిజీయెస్ట్ హీరోయిన్ అంటే వెంటనే గుర్తొచ్చేది స్టార్ హీరోయిన్ మృణాల్ ఠాకుర్. చిన్నతనంలోనే బుల్లి తెర ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చి తనదైన నటనతో తక్కువ సమయంలోనే మంచి గుర్తింపు సంపాదించింది. లవ్ సోనియా సినిమాతో ఎంట్రీ ఇచ్చి హృతిక్ రోషన్ సూపర్ 30 సినిమాలో హీరోయిన్‌గా మంచి గుర్తింపు సంపాదించింది. ఆ తర్వాత సీతా రామం, హాయ్ నాన్న, ఫ్యామిలీ స్టార్, జెర్సీ వంటి చిత్రాలతో తక్కువ సమయంలోనే స్టార్ హీరోయిన్‌గా ఎదిగింది. అయితే ఈ భామ బాలీవుడ్ హీరోతో ప్రేమలో పడినట్లు వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. హిందీ నటుడు సిద్ధాంత్ చతుర్వేదితో మృణాల్ ఠాకుర్ ప్రేమాయణం కొనసాగిస్తున్నారని కొన్ని రోజులుగా రూమర్స్ హల్‌చల్ చేస్తున్నాయి. తాజాగా వీళ్లిద్దరు కలిసి ముంబయిలోని ఓ రెస్టారెంట్‌కి వెళ్లారు. అయితే రెస్టారెంట్ నుంచి బయటకు వచ్చిన అనంతరం మృణాల్ ఠాకుర్ సిద్ధాంత్‌కు హగ్ ఇవ్వడంతో పాటు చేతులు పట్టుకుని బయటకు నడుచుకుంటూ వచ్చింది. దీంతో వీళ్లిద్దరి మధ్య ఏమైనా ఉందా? అని మాట్లాడుకుంటున్నారు. మరోవైపు మృణాల్ ఠాకుర్ %-% సిద్ధాంత్ చతుర్వేది కలిసి సంజయ్ లీలా భన్సాలీ మూవీలో నటించబోతున్నట్లు తెలుస్తుంది. దీనికి సంబంధించి అధికారిక ప్రకటన రావడమే లేట్ అని బీ టౌన్ టాక్. అమెజాన్ ప్రైమ్‌లో వచ్చిన ఇన్‌సైడ్ ఎడ్జ్ వెబ్ సిరీస్‌తో బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చాడు సిద్ధాంత్ చతుర్వేది. ఐపీఎల్ బెట్టింగ్ నేపథ్యంలో వచ్చిన ఈ వెబ్ సిరీస్ లాక్ డౌన్ సమయంలో బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. ఈ సిరీస్ అనంతరం గల్లీ బాయ్ సినిమాతో సినిమాలోకి ఎంట్రీ ఇచ్చాడు. ఆ తర్వాత దీపికా పదుకొనేతో గెహ్రియాన్, కత్రినా కైఫ్‌తో ఫోన్ బుత్ సినిమాలో నటించి మెప్పించాడు.



# దేవర ఫస్ట్ సింగిల్ ప్రోమో వచ్చేసింది

స్టార్ హీరో జూనియర్ ఎన్టీఆర్ ప్రధాన పాత్రలో వస్తున్న తాజా చిత్రం 'దేవర' కొరటాల శివ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. జాన్వీకపూర్ హీరోయిన్‌గా నటిస్తుంది. తొలిభాగం 2024 అక్టోబర్ 10న విడుదల కానుంది. ఇప్పటికే మూవీ నుంచి ఫస్ట్ లుక్‌తో పాటు గ్లింప్స్ విడుదల చేయగా.. ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. అయితే మే 20న తారక్ పుట్టినరోజు సందర్భంగా మూవీ నుంచి ఫస్ట్ సింగిల్ లాంఛ్ చేయనున్నట్లు చిత్రయూనిట్ ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా దీనికి సంబంధించి ప్రోమోను విడుదల చేశారు మేకర్స్. అనిరుధ్ ఈ సాంగ్ పడినట్లు తెలుస్తుండగా.. ఈ ప్రోమోలో ఎన్టీఆర్ సముద్రంలోంచి పడవలో వస్తున్నట్టు కనిపిస్తుంది. ఇక బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ అయితే ఒక రేంజ్‌లో అదిరిపోయింది. ఇక మే 19న వచ్చే ఫుల్ సాంగ్ కోసం తారక్ అభిమానులతో పాటు ప్రేక్షకులు సైతం ఎదురుచూస్తున్నారు. ఇక ఫుల్ మాస్ ఎంటర్‌టైనర్‌గా ఉన్న ఈ ప్రోమోనే మీరు చూసేయండి.

Vaasthava Nestham Telugu daily: Printed, Published Edited and Owned by: SYED QAMAR, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin Code: 504307, Printed at AR printers, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin code: 504307, TITLE CODE: TELMUL/2023/85744, EDITOR: SYED QAMAR Contact Number: 8099779988, Email: vntelugudaily@gmail.com, vaasthavanestham.com